హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం * హైదరాబాదు శనివారం 2-8-1975

THE ANDHRAPATRIKA Regd, H/HD-231

సంపుటం : 62 సంచిక : 122 పుటలు : 6 వెల: 25 పైసలు

వలు వర్గలమన్నికైన బేతంచర్ల పాలిష్ బండలు (Polished Slabs) మావద్ద సరసమైన ధరలకు లభించును బేతంచర్ల స్లాబ్ పాలిషింగ్ ఇండస్ట్రీస్, బేతంచర్ల పోస్టు, కర్నూలు జిల్లా. ఫోన్స్ ఆఫీసు 35, నివాసము : 44

1898 నుండి ప్రసిద్ధి గాంచినది. పండిత డి.గోపాలాచార్యులవారి జీవామృతం ఆరోగ్యమునకు - బలమునకు ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ 189 జి.ఎన్.రోడ్ మద్రాసు.17

కిష్టాగౌడ్, భూమయ్యలరిలీ దరఖాస్తులు హైకోర్టుచేత్రోసివేత

'క్షమాభిక్షకు రాష్ట్రపతిని ఆదేశించే అధికారం న్యాయస్థానానికి లేదు'

హైదరాబాద్, ఆగస్టు 1: తమకువిధించబడివున్న మరణశిక్షలు అమలుచేయవలదని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను, ముషీరాబాద్ జైలు సూపరింటెండెంటును ఆదేశించవలసిందిగా కోరుతూ నక్సలైట్ ఖయిదీలు కిష్టాగౌడ్, భూమయ్య సెట్టుకున్న రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు త్రోసిపుచ్చింది.

కనికరం చూపే అధికారం రాజ్యాంగం 72 అధికరణం ప్రకారం రాష్ట్రపతికే కలదని, ఆ అధికారం గురించి న్యాయస్థానాలు ఆదేశాలు ఇవ్వజాలవని న్యాయమూర్తులు శ్రీ కె. మాధవరెడ్డి, శ్రీ ఎస్. సుధాసూధన రావు తమ తీర్పులో పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని 72 వ అధికరణం సమర్థవంతంగా పనిచేయాలంటే రాష్ట్రపతికే ఈ విషయంలో నిర్ణయాధికారం వదలవలసి వున్నదని ఆయనను ఆదేశించే అధికారం న్యాయ నిర్ణయ వ్యవస్థకులేదని స్పష్టం చేశారు.

దేశంలో అత్యున్నత ఎగ్జిక్యూటివ్ అధికారాలు గల వ్యక్తిని "కనికరం చూపమని" కోర్టు ద్వారా ఆదేశించడానికి దరఖాస్తుదారులకు ఎట్టి హక్కులేదని వివరించారు.

కారుణ్య దరఖాస్తులు త్రోసిపుచ్చుతున్నంత మాత్రాన, రాష్ట్రపతి ఈ వ్యవహారాన్ని పునఃపరిశీలన చేయకూడదని, అర్థం చెప్పకూడదని, అయితే ఆ అధికారాల వినియోగాన్ని పరిశీలించే అర్హత న్యాయస్థానానికి లేదని తెలిపారు.

క్షమాభిక్ష ప్రసాదించడం, మరణశిక్షను జీవితఖయిదుగా లేక మరో విధమయిన తక్కువ శిక్షగా మార్పు చేయడం, 'కారుణ్యచర్య'గానే పరిగణించబడుతూ వచ్చిందని, రాష్ట్రపతి లేదా గవర్నరు చెలాయించే అధికారం, ఏ ఇతర ప్రభుత్వ చర్యలోను, న్యాయస్థానం యొక్క నిర్ణయంతోను సమమయినదిగా భావించకూడదని న్యాయమూర్తులు విశదం చేశారు. రాష్ట్రపతిని తమ నిర్ణయానికి కారణాలు చెప్పవలసిందిగా ఆదేశించే అధికారం కూడా ఎవరికీ లేదని తీర్పులో తెలిపారు.

తమ తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడానికి దాఖలయిన దరఖాస్తును కూడా డివిజన్ బెంచి కొట్టి వేసింది. మరణశిక్షలు అమలు నిలువవలసిందిగా కోరుతున్న మరో దరఖాస్తును కూడా త్రోసి వేసింది.

1970 ఏప్రిల్ 24 న ఒక వ్యక్తిని హత్యచేసినందుకు ఈ ఇరువురికి ఆదిలాబాద్ సెషన్స్ కోర్టు మరణశిక్ష విధించింది. హైకోర్టు ఈ శిక్షలను 1972 ఏప్రిల్‌లో ధృవపరచింది. దానిపై ఇరువురూ రాష్ట్రపతిని దయచూడమని కోరుతూ దరఖాస్తు పెట్టుకున్నారు. కాని రాష్ట్రపతి 1974 నవంబరులో ఆ దరఖాస్తును నిరాకరించారు.



ఆంధ్రసారస్వతపరిషత్తులో జూలై 31న జరిగిన నుహాకవి దాశరథి అభినందనసభలో కొలంబియాకంపెనీవారు రికార్డుచేసిన తమ గేయాల రికార్డులను ముఖ్యమంత్రికి శ్రీదాశరథి అందచేసినదృశ్యం. సభకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

న్యూఢిల్లీ, ఆగస్టు 1 రాజ్యాంగం(38వ సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర లభించింది

అత్యవసర పరిస్థితి ప్రఖ్యాపనను కోర్టుకు కినుకు పోయే వీలులేకుండా యీ బిల్లు చేస్తుంది

రాజకీయ నాయకుల విడుదల:ప్రధానిషరతు

న్యూఢిల్లీ, ఆగస్టు 1. నిర్బంధంలో వున్న రాజకీయనాయకులు కొందరిని విడిచి పుచ్చేవిషయంలో వారు దేశంలో ప్రమాదకరమైన పరిస్థితులను సృష్టించబోరనీ, రాజ్యాంగానికి అతీతమైన ప్రత్యక్షచర్యలను నిర్వర్తించగలరనీ హామీ లభించినవెంటనే వారిని విడుదల చేయడం జరుగుతుందనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వెల్లడించారు

అమెరికన్ పత్రిక 'సాటర్డే రివ్యూ'కు యిచ్చిన ఒ ఇంటర్వ్యూలో ప్రధాని గాంధీ ఈ విషయాన్ని [illegible] సమాధానం ఇస్తూ [illegible] అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ [illegible] త్వరలో విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. అవునని ప్రశ్న

'మాకు ప్రమాద స్థితిని సృష్టించగలనీ, రాజ్యాంగానికి అతీతమైన ప్రత్యక్ష చర్యలను నిర్వర్తించగలరనీ మాకు హామీ లభిస్తే' అని ప్రధాని సమాధానం.

దేశంలో మామూలు పరిస్థితులు ఏర్పడగలవని అనుకుంటున్నాను. మామూలు పరిస్థితులంటే దౌర్జన్య సంఘటనలకు అంతగా ఆస్కారంలేని పరిస్థితి అనేకాదు. ఆగ్రహం తగ్గి ఆత్మనిగ్రహం మరింత అధికంగా ద్యోతకం కాగలదని పరిస్థితుని నా ఉద్దేశం' అని ప్రధాని అన్నారు,

ఉస్మానియా కోర్సులకు ఎంట్రన్స్ పరీక్ష

హైదరాబాద్, ఆగస్టు 1 : ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆధీన ప్రాంతంలోని అన్ని కళాశాలలోను డిగ్రీ కోర్సులకు ప్రవేశం కోరే విద్యార్థులకు ఎంట్రన్స్ పరీక్ష జరపాలని పండితరావు ఉపసంఘం చేసిన సిఫార్సును సూత్రప్రాయంగా విశ్వ విద్యాలయపు అకడమిక్ కౌన్సిల్ నేడు అంగీకరించింది.

అయితే ఈ ఎంట్రన్స్ పరీక్ష ఎప్పటి నుంచి ప్రవేశ పెట్టాలి వద్దతులేమిటి అనే దానిని గురించి కౌన్సిల్ తన నిర్ణయాన్ని ఉపాధ్యక్షులు శ్రీ జగన్‌మోహనరెడ్డి కోరికపై వాయిదా వేసింది.

పరిహారం తీసుకోకుండా ముఖ్యమంత్రిచే 47.35 ఎకరాల మిగులు భూమి అప్పగింత

హైదరాబాదు, ఆగస్టు 1: ఖమ్మంజిల్లాలోను రెండు గ్రామాలలో తమకుగల 47.35 ఎకరాల మిగులుభూమి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ఎట్టివిధమైన పరిహారమూ తీసుకోకుండా అప్పగించివేశారు.

ముఖ్యమంత్రి తరపున ఆయన కుమారుడు శ్రీ జె. ప్రసాదరావు ఈ మిగులుభూమిని రెవెన్యూ అధికారులకు స్వాధీనం చేశారు.

శ్రీ వెంగళరావుకు ఖమ్మంజిల్లా పెనుబల్లి, పయ్యనగూడెం గ్రామాలలో 115 ఎకరాలకు కొంచెం ఎక్కువ భూమివున్నదని ఇందులో 32.54 ఎకరాలు సాగాణి, 83.10 ఎకరాలు మెట్టభూమిఅని ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఖమ్మంలో పత్రికా ప్రతినిధులకు చెప్పారు,

భూసంస్కరణల (ట్రిబ్యునల్ భూసంస్కరణల చట్టం క్రింద ఆయన కుటుంబానికి, మేజర్ కుమారునికి అనుమతించదగు భూమి ఎంత అని పరిశీలించిన మీదట ఆయనకు 47.35 ఎకరాల మిగులుభూమి వున్నదని తేలినది. చట్టం ప్రకారం తమకు పరిహారం లభించనున్నప్పటికీ పరిహారం కూడా తీసుకోకుండా భూమిని ప్రభుత్వపరంచేసి ముఖ్యమంత్రి ఆదర్శాన్ని, సత్సంప్రదాయాన్నీ సృష్టించారు.

దేశీయాంగ మంత్రికి ఘనస్వాగతం

(ఆంధ్ర పత్రిక(ఎలినిల్)

హైదరాబాద్, ఆగస్టు 1 : దేశీయాంగ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యివాళ ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్ వచ్చినప్పుడు, పలువురు మంత్రులు, మాజీ మంత్రులు, పురప్రముఖులు ఘనస్వాగతం చెప్పారు

తరువాత దేశీయాంగ మంత్రి కారులో రాజభవన్‌కు వెళ్లారు

రేపు ఉదయం పోలీస్ అకాడమీ వద్ద ఏర్పాటు చేయబడిన పోలీస్ శిక్షణ సంస్థల అధికారుల సప్తమ సదస్సు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

దేవాదాయశాఖ అధికార్లసమావేశం

హైదరాబాదు, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్‌లోని పెద్ద దేవాలయాల మరమ్మతులు, ఉద్ధరణను గూర్చి దేవాదాయశాఖ అధికారుల సమావేశం ఆగస్టు 4వ తేదీ దేవాదాయశాఖ కమిషనరు శ్రీ కె. పురుషోత్తమ నాయుడు సమక్షంలో దేవాదాయశాఖ కమిషనరు కార్యాలయంలో జరుగుతుంది. పెద్ద దేవాలయాల కార్యనిర్వాహక అధికారులు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు హాజరు అవుతారు.

చిరునవ్వుతో కష్టాలను ఎదుర్కోవడం నేర్చుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యం: ప్రధాని

న్యూఢిల్లీ, ఆగస్టు 1: గుండెల్లో ధైర్యాన్ని నింపుకుని, పెదాలపై చిరునవ్వుతో దేనినీ లెక్కచేయకుండా కష్టాలను ఎదుర్కోవడం నేర్చుకున్నప్పుడే భారతజాతి ముందుకు సాగిపోగలదని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధి నేడు ఉపగ్రహం ద్వారా రేడియోలో విద్యా బోధన కార్యక్రమాల ప్రసారానికి ప్రారంభోత్సవంచేస్తూ తెల్పారు.

దారిద్ర్యాన్ని నిర్మూలించడంకాని, గ్రామాలను అభివృద్ధి పరచడం కాని ఒక్కప్రభుత్వం యొక్క బాధ్యత మాత్రమే కాదని, ఆబాధ్యత ప్రతి ఒక్కరిపైన వున్నదని ఆమె చెప్పారు.

భారతదేశం గొప్ప రాజ్యంగా తయారు చేయాలనుకుంటున్నామని చెబితే భారత్ ఎక్కువ ప్రయత్నాన్ని కలుపుకోవాలనుకుంటున్నదని కాని, ఇతరులతో యుద్ధం చేయాలనుకుంటున్నదని కాని కాదని, భారత ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలనుకుంటున్నామని, అదే దీని అర్థమని ఆమె తెలియజేశారు.

రేడియో కార్యక్రమాల ముఖ్యంగా గ్రామస్థుల కొరకు రూపొందించబడిన కార్యక్రమాలను ఈ రోజు ఉపగ్రహం ద్వారా ఆరు రాష్ట్రాలలోని 2400 గ్రామాలకు ప్రసారం చేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలవల్ల ప్రయోజనాలను సాందేరాష్ట్రాలు ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లు. ఈ టెలివిజన్ కార్యక్రమాలు ప్రపారమయ్యే మొత్తం ప్రాంతం మూడు లక్షల చదరపు కిలోమీటర్లకు పైగా ఉన్నది.

ఈ ఉపగ్రహ టెలివిజన్ కార్యక్రమాలలో ఆరోగ్యం, ప్రథమికవిద్య, కుటుంబనియంత్రణ, వ్యవసాయం, పశుసంవర్ధకానికి సంబంధించిన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతున్నది. మన దేశం గొప్పదేశంగా తయారు కావాలంటే, మన గ్రామాలలో కొత్త జీవాన్ని నింపాలంటే మొదట ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా వుండాలంటే పరిశుభ్రంగా వుండటం అవసరమని ప్రధాని తెల్పారు.

పరకట్నం, పెళ్ళిళ్ళపై దుబారాఖర్చు పెట్టడం వంటి దురాచారాలను నిర్మూలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఏది పంచుకోవాలో ఏది త్రోసిపుచ్చాలో ప్రజలే నిర్ణయించుకోవాలని, కొత్తదైన ప్రతీది అప్పుడే మంచిదే అయివుండాలని ఎక్కడా లేదని, ప్రతిదానికోసం మంచి చెడ్డ కలుపుకుంటూరావాలని ఆమె తెల్పారు.

దేశంలో 96,000 మంది ప్రాథమికపాఠశాలోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించిన టెలివిజన్ కార్యక్రమాలను చూడాలని వారు కోరారు. విద్యాసంస్థలు, ప్రజలు మందిరాలు సంపర్కంచేసినట్లు ప్రధాన ప్రసారం ఒకటి వెలువడింది.

ఉపాధ్యాయ కుటుంబాలకు పరిహారం: జలగం హామీ

హైదరాబాదు, ఆగస్టు 1 : ప్రభుత్వోద్యోగం చేస్తూ మరణించిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల వివరాలు జిల్లావారిగా తమకు అందచేసే పక్షంలో అట్టివారి కుటుంబాలకు వెంటనే రు. 10 వేల నగదు సహాయం అందచేసే ఏర్పాట్లు చేయగలమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీ ఇచ్చారు. స్వాధీనపరచుకుని ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులకు పింఛను సౌకర్యం విషయమై శాసన మండలిలో ఉపాధ్యాయ సభ్యుల సమావేశం ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి తమకు తెలియచేసినట్లు శాసన మండలి సభ్యుడు శ్రీ సి. భుజంగరావు వ్రాస్తున్నారు.

అంతేకాకుండా ఈ అన్ని సమస్యలను ముఖ్యమంత్రి ఉపసంఘానికి శ్రీ తెల్పారు శ్రీ భుజంగరావు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు. దానిమీద ముఖ్యమంత్రి ఈ హామీ ఇచ్చారు.

గ్రామీణ ఋణాలపై నేడో రేపో మారిటోరియంమంత్రివర్గనిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 1: గ్రామీణ ప్రజలను, వడ్డీవ్యాపారుల బారినుండి రక్షించేందుకు ఒకటి రెండురోజుల్లో మారిటోరియం ప్రకటిస్తామని ఈ సందర్భంలో ప్రత్యామ్నాయ పరపతి కలుగజేసే విషయం పరిశీలించబడుతోందని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ తెలియజేశారు.

మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి ప్రకటించిన 20 సూత్రాల అర్థిక కార్యక్రమంగురించి, నేటి సమావేశంలో క్షుణ్ణంగా చర్చించినట్లు తెల్పారు.

మారిటోరియం గురించి కూడా చర్చించినట్లు ఆయన చెప్పారు. 20 సూత్రాల కార్యక్రమం అమలు విషయంలో, కేంద్ర ప్రభుత్వం చేయవలసిన, రాష్ట్రప్రభుత్వం తీసుకోవలసిన చర్యలుగురించి పరిశీలించినట్లు ఆయన తెల్పారు.

ఈ సందర్భంలో కేంద్రంనుండి రావలసిన సహాయంగురించి చర్చించేందుకు, తాము ఈ నెల 7వ తేదీన ఢిల్లీ వెడుతున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

హరిజనులకు నివేశనస్థలాల కేటాయింపునకు సత్వరచర్యలు తీసుకోవాలని నిర్ణయించబడిందని, ఇందుకు కేంద్రాన్ని మరో రూ. 2.5 కోట్లు సహాయాన్ని అర్థించినట్లు ఆయన చెప్పారు.

హరిజనులకు భారీ ఎత్తున ఇళ్ళస్థలాలు యివ్వడానికి, స్థలసేకరణలో, న్యాయశాస్త్ర సంబంధమైన యిబ్బందులను అధిగమించే విషయంకూడా పరిశీలిస్తున్నట్లు ఆయన తెల్పారు.

నిత్యావసరవస్తువుల సేకరణ

సామాన్య ప్రజలకు నిత్యావసరవస్తువులు సరఫరాచేసి, ధరల పెరుగుదలను నిరోధించడానికిగాను ఈ ఏడాది పంట మామూళ్ళ కాలంలోను 5, 6 రకాల నిత్యావసరవస్తువులను కొనుగోలుచేసి నిల్వచేయడానికి నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా సంస్థ చేపడుతుందని అందుకుగాను ఆ సంస్థను పటిష్టం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెల్పారు. ఫిర్కాస్థాయికి సూపర్‌బజార్‌లను విస్తరింప చేయాలని సంకల్పించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

సచివాలయంలో జాప్యాలు

సచివాలయంపై పైళ్ళు శీఘ్రంగా పరిష్కరించకుండా, జాప్యం జరుగుతున్న విషయాలను ఆయామంత్రులు, తమ శాఖల కార్యదర్శులతో చర్చిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. పొరబాట్లకు బాధ్యులైన వారిపై చర్య తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు.

ప్రణాళికేతర వ్యయం తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యలు గురించి ముఖ్యమంత్రి వివరిస్తూ, కొత్తపదవులను వేటిని సృష్టించబోమని, కొత్తగా కార్లు మొదలైన వాహనాలు కొనుగోలు చేయబోమని ప్రకటించారు.

మంత్రులు తమకు గల మిగులు భూమి వివరాలు భోగట్టా తమకు తెలియజేయవలసిందిగా, వారికి వ్రాసినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

నిజామాబాద్-భద్రాచలం మధ్య ఆర్.టి.సి. బస్ సర్వీసు

హైదరాబాదు, ఆగస్టు 1: హైదరాబాద్ గుండా నిజామాబాద్ నుంచి భద్రాచలానికి కొత్తగా సూపర్ డీలక్స్ సర్వీసును ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ ఈ రోజు నుంచి ప్రవేశ పెట్టింది. ఈ బస్సు నిజామాబాద్‌లో సాయంత్రం ఆరు గంటలకు బయలుదేరి, మరునాటి ఉదయం 9.00 గంటలకు నిజామాబాద్ చేరుతుంది.

ప్రజల నుంచి అందుతున్న విజ్ఞప్తులను దృష్టిలో 101, 78 మార్గాలలో అప్టల్ గంజ్ ఉమన్స్‌కాలేజి, కోఠీల నుంచి సరూర్‌నగర్‌కు పోయే అన్ని బస్సులు సరూర్‌నగర్ పోస్టాఫీసు వరకు పొడిగించబడతాయి. ఆర్. టి. సి. తీసుకున్న యీ నిర్ణయం యీ నెల 4 వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది.

భద్రాచలం చేరుతుంది. తిరుగు ప్రయాణంలో భద్రాచలంలో రాత్రి 9.30 కి బయలుదేరి, మరునాడు ఉదయం 9.00 గంటలకు నిజామాబాద్ చేరుతుంది.

ప్రజల నుంచి అందుతున్న విజ్ఞప్తులను దృష్టిలో 101, 78 మార్గాలలో అప్టల్ గంజ్ ఉమన్స్‌కాలేజి, కోఠీల నుంచి సరూర్‌నగర్‌కు పోయే అన్ని బస్సులు సరూర్‌నగర్ పోస్టాఫీసు వరకు పొడిగించబడతాయి. ఆర్. టి. సి. తీసుకున్న యీ నిర్ణయం యీ నెల 4 వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆగస్ట్ 2 వ తేదీ ఉదయం కారులో బయలుదేరి 11—30 గం. లకు కర్నూలు చేరి ప్రభుత్వ అతిథి గృహంలో బసచేస్తారు. ఆగస్ట్ 3 న కర్నూలునుంచి ఉదయం 6 గం. లకు బయలుదేరి 8న్నరకు కనగూడూరుచెళ్లి ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేస్తారు. 8—45 కు కనగూడూరులో బయలుదేరి 9—15 కు మైదుకూరు చేరి రైతుల సహకార సంఘానికి పంచాయతీ భవనానికు ప్రారంభోత్సవం చేస్తారు.

మైదుకూరునుంచి ఉదయము 9—45 బయలుదేరి 10 గం. లకు ప్రొద్దుటూరు చేరుతారు. 10—15 గం. లకు కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని దర్శిస్తారు. 10.30 గం. లకు ప్రభుత్వ బాలికా పాఠశాల రజతోత్సవ హాలుకు శంకుస్థాపన జరుపుతారు. 10—50 కు కరణాల సూర్యు భవనాలకు శంకుస్థాపన చేస్తారు. పద సుధోత్సవానికి అధ్యక్షతవహిస్తారు. 11—20 కు ప్రత్తిగింజల మార్కెటానికి ప్రారంభోత్సవం చేస్తారు. 12 గం. లకు విద్యుత్ సబ్ స్టేషనుకు పునాదిరాయి వేస్తారు. మధ్యాహ్నం 3 గం. లకు పాల సహకార పరిశ్రమ భవనాలకు శంఖు స్థాపన చేస్తారు.

టి. వి. ప్రయోగ కార్యక్రమం

బహదూర్‌గుడా గ్రామం వద్ద ముఖ్యమంత్రిచేప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 1 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యీసాయంత్రం బహదూర్‌గూడా వద్ద ఉపగ్రహం ద్వారా విద్యాబోధనకు ఉద్దేశించబడిన టెలివిజన్ ప్రయోగానికి (సైట్) ప్రారంభోత్సవం చేశారు.

బహదూర్ గూడా గ్రామం నగర శివార్లలో వున్న హయాత్ నగర్ బ్లాకులో వుంది.

గ్రామ పంచాయతీ భవనంలో అమర్చబడిన టెలివిజన్ సెట్లకు ముఖ్యమంత్రి మీట నొక్కగానే ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, యీ సందర్భంలో చేస్తున్న ప్రారంభోపన్యాసాన్ని చూచి వినినప్పుడు అక్కడకు వచ్చిన పెద్ద జనసమూహం ఆనందంతో హర్షధ్వానాలు చేశారు.

ఈ (సైట్) కార్యక్రమాలవల్ల హైదరాబాద్, మెదక్, మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాలలోని సుమారు 400 గ్రామాలకు ప్రయోజనం వుంటుంది.

ఈ కార్యక్రమాల ప్రయోజనాన్ని పొందగలగటం యీ గ్రామీణుల అదృష్టమని ముఖ్యమంత్రి ముక్తసరిగా చేసిన తమ ప్రసంగంలో అన్నారు.

దేశాన్ని అభివృద్ధి పరచటానికి ప్రధాన మంత్రి ప్రారంభించిన కార్యక్రమాన్నిఅత్యంత గ్రామీణ దంపతులకు బహూకరించారు.

హైదరాబాద్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు

టి. వి. డైరెక్టర్ శ్రీ బషీర్ అహ్మద్ [illegible] సమితి అధ్యక్షుడు శ్రీ సుదర్శన్ రావు, సమితి తరపున ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

శాసన సభ్యురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి మాజీమంత్రి శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ శ్రీ యు. వి. రాఘవేంద్రరావు గూడా మాట్లాడారు.

న్యూయార్కు కాటన్

న్యూయార్క్, ఆగస్టు 1:—	
ఓపెనింగు	49 85
క్లోజింగు	49 85

ప్రతి పండించు రైతులకు హెచ్చరిక

ప్రతి నాణ్యమైనది కాని పంట చాల తక్కువ నిచ్చే రకాన్ని పండించాలా ? లేక ప్రతి నాణ్యత అంతే వుండి పంట ఎంతో ఎక్కువ నిచ్చే రకాన్ని పండించాలా ? రైతుకు ఏది లాభం? బాగా ఆలోచించండి!

"అద్భుతమైన కొత్త హైబిడ్ వరి సిబిఎస్156"

ఎక్కువ దిగుబడినిచ్చు నాణ్యమైన ఈ విత్తనము లు సరసమైన ధరలకు అందజేయు ఏకైక సంస్థ

సీడ్సు సిండికేట్

10/1, అరండల్‌పేట, గుంటూరు-2 ఫోన్ నం 22610

ప్రకాశం జిల్లాకు మా డిస్ట్రిబ్యూటర్లు: యం. యస్. ఆర్. ట్రేడర్సు పరచూరు. ఫోన్ నెం 53

భార్యాభర్తలు

కొందరు తెలియతప్పుచేస్తారు! కొందరు తెలియనట్టేస్తారు కొందరు తెలిసినా ఫర్వాలేదులే అనుకుని చేస్తారు! తెలిసి చేసేవాళ్ళు మొండివాళ్ళు! తెలియక చేసేవాళ్ళు క్షమించబడేవాళ్ళు! తెలిసినా పర్వాలేదులే అనుకుని చేసేవాళ్ళు క్షమించరానివాళ్ళు! నువ్వు ఆ కోవకు చెందినదానవు!!

ముప్పలనేని శేషగిరిరావు సమర్పించు రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్ సమాజంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న చిత్రం!

బతికేస్థితి

నిర్మాత వై. సునీల్ చౌదరి శ్రీకృష్ణ మాటలు దర్శకత్వం దాసరినారాయణరావు

సంగీతం: సత్యమూర్తి • ఛాయాగ్రహణం: వి. ఎస్. ఆర్. స్వామి • కళ: తోట తరణి • నృత్యం: శివసుబ్రహ్మణ్యం • పాటలు: దాశరథి • సంభాషణలు: డి. వి. నరసరాజు • పాటలు: కొసరాజు, దాశరథి, వేటూరి • సంగీతం: టి. చలపతిరావు • నేపథ్యగానం: పి. సుశీల, టి. యం. సౌందరరాజన్ • నిర్మాణ నిర్వహణ: కె. వి. రెడ్డ

ప్రకటన

జగిత్యాల (కరీంనగర్ జిల్లా)లో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రికు లారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ కె. శంకరయ్య, స్థానే శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం 1–8–75 నుండి మా న్యూస్ ఏజంటుగా నియమింపబడినారు.

మేనేజరు
ఆంధ్రపత్రిక.

గుంతకల్లు

కనిపించుటలేదు

ప్రభాకర్! నీవు ఎక్కడ వున్నా వెంటనే రావలెను. లేకుంటే నాకు పుత్రరత్న ప్రాప్తి తీసుకువెళ్తాం. అంతా నీ యిష్ట ప్రకారమే జరుగుతుంది. నీ రాకకై వేచియున్నాము.

నీ అన్న, చెన్నకేశవ,
బ్యాంకు ఆఫ్ ఇండియా, విజయనగరం.2

కనిపించుటలేదు

మహమ్మదు యూసిఫ్ సాహెబ్ S/o యాకూబ్‌అలీ, మసీదు పేట, తాడేపల్లిగూడెం వెళ్లిన జాబ్జ, ఎత్తు 5'.2" వయస్సు 76 సం లు. కుడిచేతి దండమీద కోతి పచ్చ పచ్చనిఛాయ. లుంగీ, ఆఫ్‌షర్టు ధరించియున్నారు. తెలుగు, ఉర్దూ మాట్లాడగలరు వీరు 14–7–75 తేదీ నుండి కనుపించుటలేదు. ఎచ్చట వున్నదీ, ఏమైనదీ అచూకీ తెలిపిన వారికి రు. 1000 లు బహుమతి ఇవ్వబడును. గట్టు,

కుమార్తె మొహమ్మద్ పాజహాన్
C/o మొహమ్మద్ అబ్దుల్లాఖాన్,
మసీదు పేట, తాడేపల్లిగూడెం.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ

మద్రాసు విశ్వవిద్యాలయవిభాగం

ఎం ఏ మొదటి సంవత్సరం / రాష్ట్ర భాషా పరీక్షలకై మొదటి సంవత్సరం, ప్రీ కి పాస్ డి / పూర్వ సాహిత్యాదుల తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులు రావు తేదీ 16–8–75 వరకు పొడిగించబడినది.

విద్యార్థులకు ఉండవలసిన ప్రవేశ అర్హతలు

(1) ఎం. ఏ మొదటి సంవత్సరం తరగతిలో చేరుటకు బి. ఏ. లేక బి. ఎస్‌సి. లో బహుశాంగానీ ముఖ్య విషయంగానీ హిందీ తీసుకొని ఉత్తీర్ణులై ఉండాలి.

(2) పరీక్షలకై మొదటి సంవత్సరంలో చేరుటకు క్ష. హిందీ ప్రచార సభవారి రాష్ట్ర భాషా ప్రవీణ లేక దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఎస్.ఎస్.ఎల్.సి.లో కూడా ఉత్తీర్ణులై ఉండాలి

(3) ప్రీ పి హెచ్. డి. లో చేరుటకు ఎం. ఏ. హిందీలో ద్వితీయ శ్రేణిలో, సాహిత్య రత్నలో చేరుటకు రాష్ట్ర భాషా ప్రవీణ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి

అర్హులైన విద్యార్థులకు భారతప్రభుత్వం వారు నెలకు రు. 100 లు విద్యార్థి ఉపకార వేతనం ఇవ్వగలరు.

ప్రవేశంపొందగోరు విద్యార్థులు రిజిస్ట్రార్, దక్షిణ భారత హిందీ ప్రచారసభ, త్యాగరాయ నగరం, మద్రాసు– 17పేర రు. 2–00లు పోస్టలు ఆర్డరు ద్వారా పంపినచో, దరఖాస్తు ఫారం, సిలబసు వివరాలు పంపబడును.

వేమూరి ఆంజనేయశర్మ,
రిజిస్ట్రారు
విశ్వవిద్యాలయ విభాగం,
ద. భా. హిందీ ప్రచార సభ, మద్రాసు.
మద్రాసు, తేది 26.7.75

రాజంపేటలో శిశు సంరక్షణాలయం

రాజంపేట, ఆగస్టు 1: సిద్ధవటం శిశు సంరక్షణాలయాన్ని రాజంపేటకు మార్చారు.

సిద్ధవటంలోని ఈ సంరక్షణాలయంలో 60 మంది పిల్లలు వుంటున్నారు. ఇది ఒక అద్దెయింటిలో వుంటూవుంటోంది. కొంత కాలం క్రితం ఈ యిల్లు కూలి సంరక్షణాలయం మరణించింది. అప్పటినుంచి తగిన వసతిలేక చాలా యిబ్బందులకు గురి అయింది.

స్త్రీ శిశు సంక్షేమ మంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ఈ పాంతాన్ని పర్యటించి నప్పుడు ఈ అనాథ శరణాలయాన్ని దర్శించడం జరిగింది. శాసన సభ్యురాలు శ్రీమతి కె. ప్రభావతమ్మ కోరికను పురస్కరించుకుని శిశు సంరక్షణాలయాన్ని రాజంపేటకు మరలించారు.

కడపలో ఒక స్త్రీ, శిశు సంరక్షణాలయం వుంది. ఇది రెండవది. ఈ రెండూ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నాయి.

ధర్మవరంలో సబ్‌స్టేషను ప్రారంభోత్సవం

ధర్మవరం, ఆగస్టు 1: తాడిమర్రి గ్రామంలో రు. 10 లక్షల ఖర్చుతో 33–11 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సబ్‌స్టేషన్‌కు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ బి. ఎస్. మూర్తి ప్రారంభోత్సవం చేశారు.

ధర్మవరం పరిసర ప్రాంతాలకు ఈ సబ్‌స్టేషన్ ఉపయోగాన్ని వివరీకరిస్తూ సభాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. నరదన్ సాంకేతిక వివరాలను తెలియజెప్పారు.

గ్రామ సర్పంచ్ శ్రీ కె. నారాయణ ప్రసంగించారు. శ్రీ కె. వి. నరసింహయ్య వందన సమర్పణచేశారు.

అమ్మకము

గుంటూరుజిల్లా ప్రజలకుగొప్పవకాశము. సన్ స్టార్ ప్లైవుడ్‌అన్నిరకములుతగ్గింపురేట్లతో అమ్మబడును. శ్రీనివాస ఇండస్ట్రీస్, కోటేశ్వర్ రోడ్డు, నవ్యకారమేశ్వరీగుడివద్ద, గుంటూరు.3

కావలెను

అర్హతగల అభ్యర్థులనుండి ప్రిన్సిపాల్ & జూనియరు లెక్చరరుల పోస్టులకు అప్లికేషన్‌లు 11–8–75 లోపల పూర్తి విద్యార్హతలు అనుభవము గల్గిన వివరములతో పంపవలెను. డెవర్మెంట్ పోస్టులు ఇవ్వబడును. సెక్రటరీ జగన్నాథ్ ఎడూకేషనల్ కళాశాల, 57, మెహదీ పట్నము, హైదరాబాదు–28.
(Subject to Govt. Sanction)

డెల్టా పేపర్ మిల్సు లిమిటెడ్

పేంద్ర, భీమవరం తా., ప. గో. జిల్లా.

మేనేజింగ్ డైరెక్టర్, జాయింట్‌మేనేజింగ్ డైరెక్టర్ మరియు పూర్తి కాలపు డైరెక్టర్ల నియామకం మరియు పారితోషికముల కొరకు కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేయుచున్న మందర్భంలో వాటాదార్లకు **నోటీసు**

శ్రీ బి. హెచ్. విజయకుమార రాజును మేనేజింగ్ డైరెక్టర్‌గాను, శ్రీ బి. హెచ్. సూర్యనారాయణరాజును జాయింట్ మేనేజింగ్ డైరెక్టరుగాను, మరియు శ్రీ కె. సీతారామరాజును పూర్తికాలపు డైరెక్టరుగాను నియామకం మరియు వారిపారితోషికముల నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదమునకు తెలుపుకొన తల పెట్టబడింది. 10–7–1975 వ తేదీన జరిగిన అసాధారణ సమావేశములో ఆ ముత్తము పేని పారితోషికముగాను అంగీకరింపబడుటకు అవసరమైన తీర్మాలు ఆమోదింపబడినది.

బోర్డు అధికారముతో
(సం) బి. హెచ్. విజయకుమారరాజు,
మేనేజింగ్ డైరెక్టర్.

గ్రామీణ కుటుంబాల అప్పులు ఆస్తుల తీరు తెన్నులు

బొంబాయి, ఆగస్టు 1: భారతదేశంలోని గ్రామీణ కుటుంబాల అప్పులు 1971 జూన్ 30 నాటికి మొత్తం రు. 3921కోటు న్నాయని, ఇది వారి ఆస్తులలో 4.4శాతం మాత్రమేనని, వారి ఆస్తులు రు. 88409 కోట్లు 1971–72 సంవత్సరానికి సంబంధించిన అఖిల భారత అప్పులు, పెట్టుబడుల సర్వే ఆధారంగా రిజర్వుబాంక్ ప్రకటించిన వివరాలనుబట్టి తెలుస్తున్నది.

ఈ కుటుంబాలలో సుమారు 43 శాతానికి మాత్రమే అప్పులున్నట్లు తెలుస్తున్నది. కుటుంబానికి సగటున రు. 503 అప్పు ఉన్నది. సగటు ఆస్తులు రు. 11,343 వున్నాయి.

12,000 గ్రామాలలో లక్ష్మై చిలుకు కుటుంబాల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనాలను తయారుచేశారు.

గ్రామీణ కుటుంబాలకున్న రు. 3921 కోట్ల అప్పులు ఇంచుమించు పూర్తిగా నగదు బుణాలే. నస్తురూపంలో తీసుకున్నబుణాలు వాటా ఒక్క 2.5 శాతం మాత్రమే.

కౌతుకుటుంబాలలో అప్పులున్న కుటుంబాలు 46 శాతం, మిగతా కుటుంబాలలో అప్పులున్న కుటుంబాలు 34 శాతం ఉన్నాయి. రైతు కుటుంబాలలో బాకీలు కుటుంబానికి రు. 612 లు, తతిమా కుటుంబాలలో కుటుంబానికి రు. 219 చొప్పున ఉన్నాయి. వ్యవసాయ కూలీలు కుటుంబానికి సగటున రు. 162, హస్త కారులు కుటుంబానికి రు. 261లు బాకీ పడివున్నారు.

ఈ సర్వాలన్నిటిలో, బకాయిపడివున్న బాకీలు మొత్తం ఆస్తుల నిలువలో కొద్దిగా మాత్రమే ఉన్నాయి.

రైతు కుటుంబాల అప్పులు ఆస్తిలో 4.2 శాతం, వ్యవసాయకూలీల కుటుంబాల అప్పులు 14.2 శాతం, హస్తకళాకారుల అప్పులు 11.0 శాతం ఉన్నాయి.

అప్పులున్న గ్రామీణ కుటుంబాలు మేఘాలయలో 7 శాతం నుండి రాజస్థానలో 57 శాతం వరకు ఉన్నాయి. మేఘాలయలో గ్రామీణ కుటుంబానికి సగటున రు. 15 అప్పుపడివున్నది. పంజాబులో ఈ అప్పు రు. 1084 ఉన్నది. అన్ని రాష్ట్రాలలో అప్పులు ఆస్తులలో చిన్నవంతు మాత్రమే ఉన్నాయి. అప్పులు మేఘాలయలో 1శాతం కన్నా తక్కువగా ఉన్నాయి. తమిళనాడులో 10 శాతానికి కాస్త ఎక్కువగా ఉన్నాయి.

గ్రామీణ కుటుంబాలలో రైతు కుటుంబాలు 72.3 శాతం ఉన్నాయి. మొత్తం ఆస్తులు రు. 88.409 కోట్లలో రైతు కుటుంబాల ఆస్తుల వాటా 93.6 శాతం, ఉన్నది. ఇది సగటున కుటుంబానికి రు. రు. 14694 చొప్పున ఉన్నది. ఇతర కుటుంబాల సగటు ఆస్తి రు. 2600.

అగ్నిప్రమాదంలో లారీ దగ్ధం: లక్ష నష్టం

హైదరాబాదు, ఆగస్టు 1: కాకినాడ నుంచి గుంటూరుకు 150 బస్తాల చిట్టు తీసుకుపోతున్న లారీ 29 వ తేదీ అర్ధరాత్రి అగ్నిప్రమాదానికి లోనైంది. కొప్పూరుకు 16 కిలోమీటర్ల దూరాన గొడిపట్టం దగ్గర ఈ ప్రమాదం జరిగింది. నిడదవోలునుంచి అగ్నిమాపకదళంవారు వచ్చి మంటల నార్పారు.

అప్పటికే అంతా నుంచిపోయింది. లారీ చిట్టు బస్తాలు పూర్తిగా తగలబడి పోయాయి. నష్టం రు. 1,25,000గా అంచనా వేయబడింది.

మార్కెట్ ధరలు

హైదరాబాద్ బంగారం–వెండి ధరలు

హైదరాబాదు, ఆగస్టు 1:—

బంగారం తులం రూ.	620–00
వెండి 1 కిలోగ్రాం	1300–00
10 గ్రాములు	13–25

బొంబాయి, కలకత్తాలలో

స్టాండర్డ్ బంగారం (రెడి) రూ	533.00
వెండి (రెడి) రూ.	1335
కలకత్తా—వెండి (రెడి) రూ.	1285

వాల్తేర్–పూరి ఎక్స్‌ప్రెస్‌లో దోపిడి: ఆర్గురి అరెస్టు

హైదరాబాదు, ఆగస్టు 1: వాల్తేరు—పూరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న శ్రీ ఆనందభంజ్‌అలు నరసిన్హ 29వ తేదీ రాత్రి ఆరుగురు దాడిచేసి రు. 18 వేలు దోచుకున్నారు. వాల్తేరు—ఆలమండ స్టేషన్లమధ్య ఈ దోపిడీ జరిగింది. ఆయితే ఆ సమాచారం ఆలమండ స్టేషన్‌లో దిగాకనే అతడు చేసి మొత్తం సొమ్మును పోలీసులు పశపరచుకున్నారు.

నేపాలశర్మ, సర్‌దేవ్‌సింగ్, సెంకోజీలాల్, సంచారి, కైలాస్‌దాస్, ఎస్. ఆర్. ముఖర్జీ, అను నీరు ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు చెందిన వారుగా చెప్పబడుతోంది.

బళ్లారిలో సుడిరోడ్డులో దోపిడి

బళ్లారి, ఆగస్టు 1: ఇక్కడ బెంగుళూరు రోడ్డులోని సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియాసుండి రు. 25 వేలు తీసుకొని వెడుతున్న సుబ్రహ్మణ్యం, వెనుకనుండి వచ్చిన గుర్తు తెలియని ఒక వ్యక్తి క్రింద పడ్డాడనీ, అతని చేతిలోని డబ్బుసంచి లాక్కొని ఉడాయించాడు.

గజపతి దేవాలయంవీధిలో నిన మధ్యాహ్నం యీ దొంగతనం జరిగింది.

సుబహ్మణ్యం పేరు మహమ్మద్. ఇతడు హెచ్. కె. జెయిన్ రెడిమేడ్ దుస్తుల కంపెనీలో పనిచేస్తాడు. ఆ కంపెనీకే డబ్బు తీసుకువెడుతుండినాడు.

బ్రూస్‌పేట పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

తాళ్లపాకలో ఉన్నత పాఠశాల

రాజంపేట, ఆగస్టు 1: స్థానిక పంచాయతీసమితిలోని తాళ్లపాక ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అభివృద్ధి చేశారు. ఈ సంవత్సరం ఈ ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి ప్రారంభించారు.

ఉన్నత పాఠశాలకు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సమితి చైర్మన్ శ్రీ కె. మారారెడ్డి అధ్యక్షత వహించారు.

శాసన సభ్యురాలు శ్రీమతి కె. ప్రభావతమ్మ, శ్రీయుతులు కె. సత్యనారాయణ, కె. శేషగిరిరావు, ఎస్. కృష్ణమూర్తి, జి. యానాదిరాజు, శ్రీ ఎస్. రామచంద్రరాజు ప్రసంగించారు.

శ్రీ కె. రామరాజు స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. శంకరయ్య నివేదిక సమర్పించారు. శ్రీ జి. రంగరాజు వందన సమర్పణ చేశారు.

గుంతకల్లు, ఆగస్టు 1: దేశంలో నెలకొనివున్న అత్యవసరపరిస్థితి సందర్భంగా గుంతకల్లు ఆంధ్ర సహకార నూలుమిల్లు కార్మికులు మధ్యాహ్న షిఫ్టులలోను 75 నిముషాలు ఎక్కువ పనిచెయ్యాలానికి సంకల్పించారు.

దొంగ నిల్వలపై అనంతపురంలో సదస్సు

అనంతపురం, ఆగస్టు 1: 'దొంగ నిల్వలను అరికట్టాలి' అనే విషయంపై స్థానిక భగవాన్ మహేశ్వర్ నిర్వాణ సంఘం ఒక సదస్సు ఏర్పాటుచేసింది. సదస్సుకు డా. బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

సహకారశాఖ డైరెక్టరు శ్రీమతి రాజ్యలక్ష్మి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు జి. డి. జ్వాలనయ్య, వైద్యనాథ్, కె. సదాశివశాస్త్రి, జి. ఆర్. విశ్వమూర్తి, పి. సంజీవయ్య, వరదరాజన్, రామమూర్తినాయుడు, సి. ఎస్. భండారి, శ్రీమతి పద్మావతి, కలెక్టరు శ్రీ కె. చక్రవర్తి సదస్సులో పాల్గొన్నారు. శ్రీ జి. డి. జ్వాలనయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

బాపూజీ కళా నికేతన్ 25-వ వార్షికోత్సవం

హిందూపురం, ఆగస్టు 1: స్థానిక బాపూజీ కళా నికేతన్ 25 వ వార్షికోత్సవం శ్రీ పి. గోపి అధ్యక్షతన జరిగింది.

శ్రీ ఆర్యవాలాయణశర్మ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ నంజుండప్ప వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీయుతుల కల్యాణప్ప, గుండయ్య ప్రసంగించారు. సభానంతరం లలిత సంగీత కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ (ప్రైవేట్) లి.

(రాష్ట్ర ప్రభుత్వ యూజమాన్య సంస్థ)

నెయ్యి ధరల తగ్గింపు

ఆంధ్రప్రదేశ్ డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ తేది 26–7–75 నుండి ధరల పెరుగుదల అదుపునందుంచుటకై నెయ్యి ధరను తగ్గించియున్నారు.

ఒకే దఫా 1 టన్ను కంటే అధికముగా కొనువారికి రేటు
కేజి ఒకటికి రు. 16–00 మరియు చిన్న ఖరీదు అదనము.

డెలివరీ స్థలము— మిల్క్ పౌడరు ఫ్యాక్టరీ, విజయవాడ.
ఈ రేటు కొంతకాలము వరకు మాత్రమే వుండగలదు.

ఇతర వివరములకు యీ క్రిందివారితో సంప్రదింపగోరడమైనది

డి డిప్ ఎగ్జిక్యూటివ్ (మార్కెటింగ్)
ఎ. పి. డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ (ప్రైవేటు) లిమిటెడ్,
లాలాపేట, హైదరాబాద్—500040
టెలిఫోన్ నెం: 71901

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

కోయిలకుంట్ల సబ్–స్టేషన్ వద్ద 2 ఎమ్ బ్యాంక్ క్వార్టర్లు– 2 బ్యాంకుల నిర్మించడానికి రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సూపరింటెండింగ్ ఇంజనీరు/ ఆపరేషన్/ అనంతపూర్ వారిచే 26–8–1975 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. హాజరు కాగోరు టెండరుదారు మరియు వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షంలో టెండర్లు అదే రోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును ఎల్. ఎస్. కాంట్రాక్టు పద్ధతి (ఆరు మాసములు), సుమారు పని విలువ రు 1,07,000 మరియు చెల్లించవలసిన ధరావతుసొమ్ము రు. 2,675–00.

విజయం పొందిన టెండరుదారు ఒప్పందమునకు దిగేకాలములో ధరావతు సొమ్ముగాక సెక్యూరిటీ డిపాజిటుగా 2½% చెల్లించవలెను & బిల్లునుండి మిగులు 5% తగ్గించబడును

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనంతపూరులో చీఫ్ ఎక్కౌంటెంట్/ఎక్స్‌టెండింగ్ ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్/ ఆపరేషన్/ అనంతపూర్‌వారి పేర చెల్లించబడ్డ నట్లు సాధిస్తు డిమాండు డ్రాఫ్ ద్వారా ఒక్కొక్క స్పెసిఫికేషనుకు రు 6–18 చెల్లించి 15–8–1975 వ తేదీ వరకు ఈ క్రింది సంతకందారు కార్యాలయం నుండి పని దినములోనైనా టెండరు షెడ్యూళ్ల నకళ్లు, స్కెచ్‌లు, నమూనాలు మరియు నియమములు మరియు నిబంధనలు పొందవచ్చును. స్పెసిఫికేషను ఖరీదు తిరిగి జమరాదు (వతి టెండరుదారు ధరావతు సొమ్ము క్రింద చీఫ్ ఎక్కౌంటెంట్/ ఎక్స్‌టెండింగ్/ అనంతపూర్, సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయం/ ఆపరేషన్/ అనంతపూర్ వారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనంతపూర్‌లో చెల్లించబడునట్లు క్రాస్డు డిమాండు డ్రాఫ్/ పే ఆర్డరు జతపరచవలెను.

తెలిపిన తేదీ మరియు కాలము తరువాత అందిన టెండర్లు నిరాకరింపబడును. కాలపరిమితి లేని వివరములేని టెండర్లు తెరువకుండా త్రిప్పివంపబడును. పార్టీల ఆవస్యకములకు బోర్డు బాధ్యత వహించదు. మరియు ఉత్తరప్రత్యుత్తరములుకూడా జరుపబడవు ఎట్టి కారణములు తెలుపకనే ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించు హక్కు ఈ క్రింది సంతకందారుకు గలదు.

బి. ఎస్. మూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఆపరేషన్ సర్కిల్, అనంతపూర్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ, ఇరిగేషన్ సర్కిల్ నెం. 3, నిజామాబాద్-503001

టెండరు నోటీసు నెం. 14/75-76

ఈ దిగువ పేర్కొన్న పనులకు నిర్ణీత అర్హతలు గలిగి (ఆయా పనుల కెదురుగా తెలిపిన తరగతులలో తేది 10–7–196' జి. ఓ. ఎం. ఎస్. నెం. 1077 ప్రకారము రిజిస్టర్డై యుండవలెను) కంట్రాక్టర్లనుండి, ప్రసిద్ధ సంస్థలనుండి సీలు వేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్, పి. డబ్ల్యు. డి. ఇరిగేషన్ సర్కిల్ నెం. 3, నిజామాబాద్ వారు 6–9–1975 సా 3 గంటల వరకు స్వీకరించి అదేరోజు సా. 3–30 గంటలకు హాజరై టెండరర్లు లేక వారిచే గుర్తింపబడిన ప్రతినిధుల సమక్షంలో తెరచెదరు

వ. నెం.	పని పేరు	కాంట్రాక్టు విధానం	టెండరులో దాఖలు చేయవలసిన ధర 11% వంతున	ధరావతు సొమ్ము, టెండరు షెడ్యూళ్ల ఖరీదు మరియు ఆర్థికాంశాలు	పని పేరుపడిన కాలము	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు షెడ్యూళ్ల ఖరీదు	టెండరు దరఖాస్తులు స్వీకరించిన తేదీ	టెండరు షెడ్యూళ్లు జారీ చేయు తేదీ	టెండరు తెరువు తేదీ
1	2	3	4	5	6	7	8	9	10	
1.	మెదక్ జిల్లా జహీరాబాద్ తాలూకా, పోట్పల్లి గ్రామంకు చెందిన పోట్పల్లి చెరువునకు పునరుద్ధరణ.	ఎల్. ఎస్.	రు. 425	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.డబ్ల్యు.డి. ఐ.బి. డివిజన్, మెదక్.	12 నెలలు	రు. పై. 20–90	27.8.75	1975 నండి 2975	III అంతకు పైబడి	

1. ఈ ఆఫీసు జారీ చేసిన నిర్ణీత ఫారములలో టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు షెడ్యూళ్ల ఖరీదును చెల్లించిన చలానును జతపర్చి వ్రాత పూర్వకమైన దరఖాస్తుకు జతపర్చి దాఖలుచేసి, సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారి ఆఫీసు, పి డబ్ల్యు డి, యిరిగేషన్ సర్కిల్ నెం. 3, నిజామాబాద్‌నుండి టెండరు షెడ్యూళ్లు పొందవలెను. టెండరు షెడ్యూళ్ల పోస్టు ద్వారా పంపరు. అసక్తిగల టెండరర్లు స్వయంగా ఈ ఆఫీసునుండి ఏ పని రోజులలోనైనను, ఆఫీసు పనివేళలకు పై తెలిపిన కాలపరిమితిలోగా టెండరు షెడ్యూళ్లు తీసుకొనే ఏర్పాటు చేసుకొనవలెను.

2. పై నిర్ణయించిన గడువు తేదికి తర్వాత అందిన దరఖాస్తులు స్వీకరించరు.

3. టెండరు, షెడ్యూళ్ల కొరకు వంపే దరఖాస్తులలో టెండరర్లు తమ రిజిస్ట్రేషనుకు సంబంధించిన రుజువులను జత పర్చవలెను. దరఖాస్తులతోబాటు రిజిస్ట్రేషనుకు సంబంధించిన రుజువులు జతపర్చనివారి టెండరు షెడ్యూళ్లు జారీ చేయబడవు. అసంపూర్తిగా వున్న దరఖాస్తులు మరియు గడువు దాటివచ్చిన దరఖాస్తులు నిరాకరించబడును.

4. టెండరు షెడ్యూళ్ల ఖరీదును ట్రెజరీలో పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్న "882 Cash remittances & Adjustments between offficers and rendering accounts to the same Accountant General, Accounts Officer (b) P. W. Remittances into Treasury III, O. R." అనే ఖాతాలో చెల్లించవలెను. టెండరు షెడ్యూళ్ల ఖరీదుకు మని ఆర్డర్లు, డిమాండు డ్రాఫ్టులు అంగీకరించబడవు.

5. పై తెలిపిన ధరావతు సొమ్మును ట్రెజరీ చలాను రూపంలో పైన పని కెదురుగా తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్న "K. Deposit and advances (b) Deposits not bearing interest 843 civil Deposits - Earnest Money (I. B.) ఖాతాలో చెల్లించి, ఈ చలానును సీల్డు కవరు పైభాగమున తప్పక జతపర్చవలెను. లేనియెడ టెండర్లు నిరాకరించబడును. 1 శాతం మిగతా ధరావతును అగ్రిమెంటు సమయంలో చెల్లించవలెను.

6. ఇతర రాష్ట్రములోని టెండరర్లు ధరావతును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వారిపేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాయొక్క అనుబంధ బ్యాంకులపై క్రాస్ చేసిన డిమాండు డ్రాఫ్ రూపంలో చెల్లించవలెను.

7. ఏ కారణము చెప్పకుండా టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించే హక్కు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి, ఇరిగేషన్ సర్కిల్ నెం. 3, నిజామాబాద్‌వారు రిజర్వు చేసుకొనియున్నారు.

డి. రాజేంద్రకుమార్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
ఇరిగేషన్ సర్కిల్ నెం 3, నిజామాబాద్.

తాడేపల్లిగూడెంలో జూలై 27 వ తేదీన ఆత్మహత్య చేసుకున్న కుటుంబ సభ్యుల విషాదకర దృశ్యం

తాడేపల్లిగూడెంలో కుటుంబ ఆత్మహత్య: మరికొన్ని వివరాలు

తాడేపల్లిగూడెం, జులై 31: శ్రీ మంచాల సత్యనారాయణ కుటుంబం ఆత్మహత్య కేసులో, పోలీసు సూపరింటెండెంటు శ్రీ సుకుమార్ సూచనపై డి. ఎస్. పి. శ్రీ జి గంగిరెడ్డి పర్యవేక్షణలో, సర్కిలు ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వరరావు దర్యాప్తు ప్రారంభించారు.

ఈ హత్యకేసులో ఎవరినీ అనుమానించుట లేదనీ, పొటాసియం సైనైడ్ వంటి విషపదార్థము వాడబడి ఉంటుందనీ శ్రీ సుకుమార్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు. స్థానిక ప్రభుత్వ వైద్య అధికారి శ్రీ కె. ఎస్. వి. ఎం. రామారావు శవపరీక్షలు సాగించారు.

మృతుల యింట్లో, టేబులుపై ఏదో తెల్లటి పవుడర్ కాగితంలో కనుగొనబడింది. ఇదంతా ముందుగా వేసుకున్న పథకం ప్రకారం జరిగిందనిమామూలుగా వూహించబడింది. మృతుడు శ్రీ సత్యనారాయణ (దాబీ) చేతిలో పాన్ రివాల్వర్ వుంది. భార్య, తనూ ఒకగదిలో, మిగతా 6 గురు పిల్లలు వేరొక గదిలో ఉన్నట్లు కనుగొనబడ్డారు. కుటుంబ సభ్యులు వరుసగా శ్రీ మంచాల సత్యనారాయణ (40), శ్రీమతి రాధారుక్మిణి (36), లక్ష్మి (16), అనురాధ (14) సుజాత (13), వెంకటేశ్వరరావు (12), వెంకట గరటరాజు (11), పద్మావతి (10).

27వ తేదీన సందర్శించి జనం మృతుల కుటుంబం దగ్గర, 28వ తేదీన శవపరీక్షలు జరిగిన హాస్పిటలు వద్ద, ఆ సాయంత్రంస్మశాన వాటికలో గుమిగూడి వుండటం కనిపించింది.

శ్రీ సత్యనారాయణ తణుకులో కిర్సనాయిలు వ్యాపారం చేసేవారు.

అనంతపురంలో పాఠ్య పుస్తకాలకేంద్రం: విక్రేతలవిజ్ఞప్తి

అనంతపురం, ఆగస్టు 1: పాఠ్యపుస్తకాల విక్రయంలో పుస్తక వ్యాపారులు గిరి అవుతున్న కష్టనష్టాలు దృష్ట్యా అనంతపురంలో ఒక పాఠ్య గ్రంథ కేంద్రాన్ని ఏర్పాటుచెయ్యాలని పుస్తక వ్యాపారుల సంఘం అధ్యక్షులకు శ్రీ డి. మోహన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిగతా జిల్లాలలో ఏర్పాటుచేసినటు, అనంతపురంలోకూడా పాఠ్యగ్రంథ కేంద్రాన్ని ఏర్పాటుచెయ్యాలని, ఈ కేంద్రమంచి చిలర పర్తకులకు పుస్తకాలు సరఫరాచెయ్యాలి ఈ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

రవాణా ఛార్జీలు తగ్గించడానికి, పుస్తకాలు విద్యార్థులకు ప్రత్యేకంగా పంపిణీ చెయ్యడానికి ఈ పద్ధతి అత్యంత అవసరమని శ్రీ మోహన్ ఈ విజ్ఞప్తిలో వ్యక్తపరిచారు.

సాహిత్య సమావేశం

అనంతపురం, ఆగస్టు 1: ఇటీవల ఇక్కడ జరిగిన సాహిత్య సమావేశానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

'మహాభారతం–ధ్వని' అనే విషయంపై డా. శలాక రఘునాథశర్మ ఉపన్యసించారు. డా. వి. రామచంద్రచౌదరి స్వీయకవితాగానం చేశారు. సమావేశశాఖ డైరెక్టరు శ్రీమతి రాజ్యంఎన్నా, శ్రీ పి. లక్ష్మీనారాయణరెడ్డి మొదలైన ప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు. డా. కోదాడ మహాదేవశాస్త్రి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

గుంతకల్లు సూలుమిల్లు కార్మికుల విజ్ఞప్తి

గుంతకల్లు, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్ సహకార నూలుమిల్లు పనిలోనుండి తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. వీరన్న చేనేత డిప్యూటీ డైరెక్టరు శ్రీ బలరాంకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్మికుల తరపున శ్రీ రామచంద్రగౌడు వినతిపత్రం సమర్పించారు.

బాపట్ల తాలూకాలో వరదలవల్ల 15 వేల ఎకరాల ముంపు

నిడుబ్రోలు, ఆగస్టు 1: గుంటూరు జిల్లా కొండపర్రూరు గ్రామంల

రైల్వే కార్యకలాపాల్లో సర్వతో ముఖాభివృద్ధి: కురేషి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1: అత్యవసర పరిస్థితి ప్రకటించబడినప్పటినుండి రైల్వే కార్యకలాపాలలో సర్వతోముఖమైన అభివృద్ధి కనిపిస్తున్నదని రైల్వేల సహాయ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషి తెలియజేశారు.

ఆకాశవాణిలో ఆయనతో ఇంటర్వ్యూ జరుపబడింది. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఈ వారంలో రైల్వేబోర్డు కనిపెట్టి చూస్తున్న నిర్దిష్ట రైళ్ళు నిర్ణీత వేళలను పాటించడం సగటున 95 శాతం కన్నా ఎక్కువగా వున్నదని, కొన్ని రోజుల్లో ఈ రైళ్ళన్నీ సరైన వేళకువచ్చి, సరైన వేళకు వెళ్తాయని చెప్పారు.

టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసే ప్రయాణికులను పట్టుకోవడానికి నిర్వహింపబడుతున్న ఆకస్మిక తనిఖీల ప్రభావాన్ని గురించి మాట్లాడుతూ ఆయన ఎప్పుడూ టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసే అలవాటు ఉన్నవారు ఇప్పుడు భయపడుతున్నారని, ప్రాంతీయ రైల్వేలన్నిటిలో బుక్కింగ్ కిటికీల వద్ద టిక్కెట్లు అమ్మకం బాగా ఎక్కువైందని శ్రీ కురేషి తెల్పారు.

జూలై 20వ ఆర్థిక వత్సరం రోజుల్లో 84,000 మంది టిక్కెట్లులేని ప్రయాణికులను పట్టుకోవడం, వారి వద్దనుండి రు. 11 లక్షలను కట్టించుకోవడం జరిగిందని, ఆయన చెప్పారు. అదేకాలంలో 12,700 మంది టిక్కెట్లు లేని ప్రయాణికులపై కేసు పెట్టబడిందని, వారిలో 7400 మందికి జైలుశిక్ష విధింపబడిందని, కోర్టు విధించిన రు. 1.17 లక్షల జరిమానాకూడా వారి వద్దనుండి రాబట్టుకోవడం జరిగిందని ఆయన తెల్పారు.

సంఘ విద్రోహ శక్తులు అలారం గొలుపుట లాగే సంఘటనలను తగ్గించడానికి రైల్వేలు అనేక చర్యలు తీసుకున్నాయని కూడా ఆయన చెప్పారు.

అత్యవసర పరిస్థితి విధింపబడిన పిమ్మట రైల్వే సిబ్బందిలో క్రమ శిక్షణను, సవ్యమైన సంపాదించడానికి, సమర్థమైన ఆచరణ సాధ్యమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు. ఇప్పుడు రైల్వే సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాద చూపిస్తున్నారని, బాగా క్రమశిక్షణతో మెలగుతున్నారని, పైళ్ళు చురుకుగా కదులుతున్నాయని, ప్రయాణికులను బాగా చూస్తున్నారని, రైల్వేల నుండి సామాన్య ప్రయాణికుడు ఆశించే సుఖాలు అందజేయబడుతున్నాయని శ్రీ కురేషి చెప్పారు.

జూలై 31 న జూబ్లీహాలు (హైదరాబాద్)లో నైద్యంలో 'డిప్లొమా' తీసుకున్న వారి సభలో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు స్నాతకోపన్యాసమిచ్చినప్పటి చిత్రం. ఇందులో ఆరోగ్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు, కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. సాయ్, ఇండియన్ మెడిసిన్ డైరెక్టరు శ్రీ బి. ఎల్. నరసింహులు కూడా వున్నారు.

రాష్ట్ర విద్యుత్ పథకాలకు కేంద్ర సహాయంపై చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 1. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది నిర్వహించతలపెట్టిన విద్యుత్ పథకాలకు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిన ఆర్థిక సహాయం విషయమై ప్రణాళికాసంఘంతోను, కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రిత్వంతోను రాష్ట్ర విద్యుత్మంత్రి అధ్యక్షుడు శ్రీ వార్ల తాతారావు చర్చలు జరిపారు.

దిగువ సీలేరు జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టుకు, కొత్తగూడెం, విజయవాడ థర్మల్ కేంద్రాలకు, శ్రీశైలం జలవిద్యుత్ పథకానికి రాష్ట్రం కేంద్ర సహాయాన్ని అర్థించినట్లు ఆయన పత్రికలవారికి తెలియచేశారు.

ఎగువ సీలేరు జల విద్యుత్ పథకం సమస్య గురించి బిర్లా, ఆంధ్ర రాష్ట్రాల అధికారులు కేంద్ర విద్యుత్ మంత్రిత్వంలో జరిపిన చర్చలలో శ్రీ తాతారావు పాల్గొన్నారు. బలిమెల డామునకు క్రింది కాల్వల మరమ్మతులుగాను ఎగువ సీలేరువద్ద 120 మెగావాట్ల విద్యుదుత్పత్తి ఆపు చేయడ జరిగిందని ఆయన చెప్పారు. ఆ మరమ్మతులు ఇంకా జరుగుతున్నాయన్నారు. ఈలోగా పోట్టేరువాగువద్ద తన అవసరాలకు ఉత్పత్త్యయ విద్యుత్‌నుంచి, ఎగువ సీలేరు విద్యుదుత్పత్తి నిలిచిపోయిన కారణంగా ఆంధ్రకు ఇబ్బంది లేకుండా 80 మెగావాట్ల విద్యుత్‌ను బిర్లా సరఫరా చేస్తోందని ఆయన చెప్పారు.

భారతీయ వైద్య పద్ధతుల వైశిష్ట్యం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రశంస

హైదరాబాద్, ఆగస్టు 1: భారతీయ, వైద్య పద్ధతులు ప్రకృతి వైద్య పద్ధతులు శతాబ్దాలుగా తమ మనుగడను నిలుపుకున్నాయంటే, అది వాటి శక్తికి నిదర్శనమని, అవి వ్యాధులను నయం చేయడానికి ఎంతో తోడ్పడుతున్నవని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వక్కాణించారు.

ఏ చికిత్సకైనా, అది పనిచేసే తీరు, దానికి లగ్నిపరీక్ష అని, అందువల్ల భారతీయ, ప్రకృతి వైద్య విధానాలు పరిఢవిల్లుతున్నాయని ఆయన అన్నారు.

భారతీయ వైద్యమండలి (హైదరాబాద్) వారి ఆయుర్వేద, యునాని, ప్రకృతి వైద్యం, హోమియో డిప్లొమాల ప్రదానోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆధునిక వైద్యులకు ప్రాచీన వైద్య విధానాల వల్ల కలిగే లాభాలపట్ల నమ్మకం వల్ల అన్ని రకాల వైద్యాలు ఒకదానికొకటి తోడ్పడే అవకాశం కలుగుతున్న విశాల దృక్పథానికి కొంతవరకు దారి తీసినందుకు హర్షం వెలిబుచ్చారు.

విస్తృతమైన వైద్య శాస్త్రాల వల్ల మానవుల, వ్యాధులు, రుగ్మతలు, నివారణ నయం చేయడంలో పిడివాదాలకు తావు లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

భారతీయ వైద్య పద్ధతుల లాభాలను ముఖ్యమంత్రి వివరిస్తూ ఈ వైద్యాలకు ఖర్చు తక్కువ కాబట్టి సామాన్యులకు, అందుబాటులో వున్నాయని స్థానికంగా అభ్యసించే ముడి పదార్థాలతో ఈ అవుషధాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతుందని అన్నారు.

గ్రామీణ వాతావరణంతో పరిచయం వున్న వ్యక్తులను ఈ వృత్తికి ఎంపికచేయడం సాధ్య పడుతుందని, పట్టభద్రులైన తర్వాత వారి సేవలను గ్రామీణ ప్రాంతాలకు వినియోగించ తగునని శ్రీ వెంగళరావు వివరించారు. ఈ వాస్తవాలను ఏ ప్రభుత్వమూ విస్మరించడానికి వీలులేదని ఆయన అన్నారు.

భారతీయ వైద్య పద్ధతులు ఆరోగ్యవృద్ధి, పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నాయని, వ్యాధుల చికిత్సకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వాలని ఆయన చెప్పారు.

ప్రభుత్వ రంగం చేపట్టదగు వస్తూత్పత్తి గురించి సర్వే

న్యూఢిల్లీ, ఆగస్టు 1: ప్రభుత్వ రంగంలో ఏయే వినియోగదారీ వస్తువుల ఉత్పత్తి ప్రారంభించవచ్చో గుర్తించేందుకు సమగ్ర దర్యాప్తు జరుగుతోందని, ప్రభుత్వరంగపరిశ్రమల పార్లమెంటరీ సంఘానికి తెలియచేయబడింది.

వినియోగదారీవస్తువులకు గిరాకీ పెరిగి, కొరతలు ఎదుర్కొనవలసివస్తున్న కారణంగా ప్రజలు ఎక్కువగా నిత్యవాడకంలో వినియోగించే వస్తువుల ఉత్పత్తికి ప్రభుత్వం పూనుకోవాలని అంతకుముందు ఈ సంఘంవారు ప్రభుత్వాన్ని కోరి ఉన్నారు.

ఈ పార్లమెంటరీసంఘం లోక్‌సభ ముందు ఉంచిన 72వ నివేదికలో, ఇలాంటి అవకాశాలనుగురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరడం జరిగింది. ప్రధానమైన అవసరమైన వస్తువుల ఉత్పత్తి శక్తి దేశంలో ఇంతకుముందే నెలకొని ఉండి, విదేశీయులు ఎక్కువగా దానిని అదనపు చేస్తున్న రంగాలలో ప్రభుత్వ రంగం ప్రవేశించాలని సూచించబడింది.

అయితే ఈ విషయం ఇప్పుడు ప్రభుత్వ రంగ సంస్థల విచారణ సంఘం ఏ రంగంలో ఇకా ప్రవేశించేందుకు వీలుందో పరిశీలిస్తోందని, ఇది పూర్తి కావడానికి మరి కొంతకాలం పడుతుందని, అది పూర్తయితే కాని వారు తమ సూచనలు సిద్ధం చేయలేరని ప్రభుత్వం తరపున తెలియచేయడం జరిగింది.

ప్రభుత్వ రంగం బాధ్యతలు, లక్ష్యాలను గురించి శ్వేతపత్రం ఒకటి ప్రకటించాలన్న తమ సూచనను ప్రభుత్వం అంగీకరించిందని ఆ సంఘం వారు తమ నివేదికలో పేర్కొన్నారు. అయితే ఆ పత్రం చాలా సమగ్రంగా తయారు కావలసిఉన్నందున అందుకు కొంతకాలం పడుతుందని ప్రభుత్వం తెలియచేసింది.

ప్రభుత్వ రంగ పరిశ్రమల ఆర్థిక, సాంఘిక లక్ష్యాలతో కూడిన వివరణ పత్రం లేనంతవరకు దాని పరిశ్రమలు పనిచే సేతీరు, యాజమాన్యాల సామర్థ్యం గురించి విమర్శలు రాకతప్పదని ఈ సంఘం తన నివేదికలో తెలిపింది.

వేరుశనగ పంట భీమా పథకం అమలులో నష్టం

బొంబాయి, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లలో 500 ఎకరాల భూమిలో వేరుశనగ పంట విషయంలో రెండు పంటల భీమా పథకాలను ప్రయోగాత్మకంగా జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ అమలుచేసి చూసింది. కాని రెండు రాష్ట్రాలలోను దుర్విక్టం మూలంగా చాలా నష్టమే కలిగింది.

ప్రీమియం రాబడి రు. 160 వేలుకాగా రు. 23 స్థర లక్షల క్లెయిములరూపంలో చెల్లించుకోవలసి వచ్చింది.

ప్రతివిషయంలో నాలుగు ప్రయోగాత్మక పథకాలు, గోధుమకు సంబంధించి కొద్ది ప్రాంతంలో ఒక పథకం గురించి ఈ సంస్థ అనుభవాలను చెయిర్మన్ శ్రీ జె.ని. కపాడియా తదితర అధికారులు పత్రికా విలేకరులకు వివరించారు. పైలట్ పథకాల గురించి వివరమయిన మదింపు జరిగిందని, అత్యధికమయిన అంశాలను పూనా సమావేశంలో లోనాన్నావద్ద ఒక పరిశోధనామండలి పరిశీలిస్తున్నదని చెప్పారు. ఏమయినా పెద్ద ఎత్తున పంటల భీమా అమలుచేయబోతున్నామని అన్నారు. ఈ పథకాలు ఏ పద్ధతిలో రూపొందించాల్సినదీ ఆలోచించవలసివున్నదని విశదం చేశారు.

సంస్థ జనరల్ మేనేజరు శ్రీ ఆర్. వి. మాధవరావు వేరుశనగ భీమాపథకం చాలా నష్టానికి గురయిందన్నారు. ప్రతి పథకం క్రింద గుజరాత్‌లో ప్రీమియం రాబడి రు. 25 వేలుకాగా క్లెయిముల క్రింద చెల్లింపులు రు. 25 వేలు అయిందని తెలిపారు. తమిళనాడులో ప్రతి పథకం ప్రోత్సాహకరమే నన్నారు. మహారాష్ట్రలో గోధుమ పథకం క్రింద ప్రీమియం రాబడి రు.3500, క్లెయిముల తాలూకు చెల్లింపులు రు. 2700 అని వివరించారు. ప్రతి పథకం ఆంధ్రప్రదేశ్, కర్నాటకలకు కూడా వర్తింపజేస్తున్నామని అన్నారు.

1971 లో సాధారణ భీమా జాతీయం చేశాక దాదాపు 100 కంపెనీల కార్యకలాపాలు జి. ఐ. సి. క్రింద ఏకీకరణచబడినవని శ్రీ కపాడియా తెలిపారు. ఈ సంస్థ, దాని సబ్సిడియరీలు సాలీనా 30 లక్షల పాలసీలు జారీ చేస్తున్నవని వెల్లడించారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సర కమిటి సమావేశము

హుజూరాబాద్, జూలై 31: పంచాయతి సమితి కార్యాలయములో అంతర్జాతీయమహిళా సంవత్సర కమిటి సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ కేతిరి శాయిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో మహిళల సంక్షేమానికై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశానికి కరీంనగర్ జిల్లా మహిళా సంక్షేమశాఖాధికారి శ్రీమతి వై. భారతమాత కూడా హాజరైనారు. శ్రీ శాయిరెడ్డిమాట్లాడుతూ స్త్రీలకు సమితి నిధుల నుండి కోళ్ళు పెంపకం చేయుటకు, టీకాంటీన్ నడుపుటకు తగిన సహాయాన్ని అందించగలమని అన్నారు. సమితిసభ్యురాలు శ్రీమతి కేసరి కనకలక్ష్మి కూడా చర్చలో పాల్గొన్నారు. సమితి మహిళా విస్తరణాధికారి శ్రీమతి వి. యం. హేమలత వందనసమర్పణలతో సమావేశము ముగిసినది.

నిజామాబాద్ జిల్లా దేవాలయ ధర్మకర్తలు

నిజామాబాద్, జూలై 31: నిజామాబాద్ దేవాదాయశాఖసహాయకమీషనర్ నిజామాబాద్ జిల్లాలోని ఆయా దేవాలయాలకు మూడు సంవత్సరాలకు గాను ఈ క్రింది వారిని ధర్మకర్తలుగా నియమించారు.

బోధన్ తాలూకా సాలూరా పూర్‌లోని శ్రీ మారుతి దేవాలయానికి శ్రీయుతులు రాంకిషన్ బజాజ, రాంకిష్టయ్య, ఉధవ్ పటేల్, నారాయణ గంగారాం, దాదారావు, మానిక్‌రావు, మరియు మారుతి చందన్ పవర్.

అల్లూరు పట్టణంలోని జమ్మి శ్రీ అంజనేయస్వామి ఆలయానికి శ్రీయుతులు దేవిదాస్‌శర్మ, మురళీధర్ సోదా, డి. విజయకుమార్, హరినాథ్, మాధవరావు, దోండీ నారాయణ, మరియు శ్రీ మానిక్‌రావు.

కామారెడ్డి తాలూకా, సదాశివనగర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి శ్రీయుతులు కె. రాజేశ్వరరావు, బి. దత్తాత్రి, టి. నారాయణ శర్మ, జి. హనుమాన్‌రెడ్డి మరియు శ్రీ జె. వి. యస్. యస్. రామమూర్తి. (స్వ. వి.)

సంతాపం

హుజూరాబాద్, జూలై 31: దుబ్బాకలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మిక మరణంపట్ల పాఠశాల విద్యాకమిటి సభ్యులు, ఉపాధ్యాయవర్గం, విద్యార్థిబృందమునంతాపాన్ని కలిగించారు.

కరీంనగర్‌లో విద్యార్థులకు క్రీడాశిక్షణ శిబిరం

కరీంనగర్, జూలై 31: నెహ్రూయువక కేంద్రం ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థులకు జూలై 28వ తేదీనుండిఆటలలో ప్రత్యేక కోచింగ్ శిబిరాలు నిర్వాటు చేశారు.

ఈ కోచింగ్ బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వాలీబాల్, మరియు అత్లెటిక్ ఈవెంట్స్‌లో ఇవ్వబడుతుంది.

కరీంనగర్ పోలీస్ పెరేడ్ మైదానం, కరీంనగర్ బాలురజూనియర్ కళాశాల(గ్రౌండ్) వద్ద ఉదయం 6 నుండి 8వరకుసాయంత్రం 4—30 నుండి 6—30 వరకు కోచింగ్ ఇస్తారు. ఇతర వివరాలకు కేంద్రానికి చెందిన వ్యవస్థాకుని సంప్రదించవచ్చు.

సహకారశాఖమంత్రి సంతాపం

హైదరాబాద్, ఆగస్టు 1: సహకార శాఖమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు రణమండ్లి ఎం. ఎల్. ఎ. శ్రీ బత్తుల మల్లికార్జునరావు మృతికి తమ గాఢ సంతాపం ప్రకటించారు.

శ్రీ మల్లికార్జునరావు త్రికరణశుద్ధిగల కార్యకర్త అనీ, సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా పాల్గొనేవారనీ, తాము ఒక ఆప్త మిత్రుని కోల్పోయామనీ మంత్రి అన్నారు.

సంతాపం

హుజూరాబాద్, జూలై 31: దుబ్బాకలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కొత్త శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మిక మరణంపట్ల పాఠశాల విద్యాకమిటి సభ్యులు, ఉపాధ్యాయవర్గం, విద్యార్థిబృందమునంతాపాన్ని కలిగించారు.

మందుల వ్యాపారుల మంచి నిర్ణయం

నల్గొండ, జూలై 31: అత్యవసరపరిస్థితి దృష్ట్యా, ప్రజల సౌకర్యార్థం మందులను సరసమైన ధరలకు విక్రయించాలని పాటాలను రక్షించే అత్యవసర వస్తువులను అందుబాటులో వుంచాలని నల్గొండకెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అస్సోసియేషన్ సమావేశంలోతీర్మానించారు.

ఎక్కువ పని

స్థానిక రెవిన్యూ డివిజినల్ అధికారి కార్యాలయంలోని తదితర ఉద్యోగులు దేశంలో అత్యవసర పరిస్థితి కాలంలో ఒక గంట ఎక్కువగా పనిచెయ్యాలని నిర్ణయించుకున్నారు.

జంటనగరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాదు, ఆగస్టు 1: హైదరాబాద్ సికింద్రాబాద్ పోలీస్ పరిధుల్లలోను, ఉస్మానియా యూనివర్సిటీ, బాలానగర్ పోలీస్‌స్టేషన్‌ల అజమాయిషీ ప్రాంతాల్లోను సభలు, సమావేశాలు పూరేగింపులను నిషేధిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తరువులు జారీ చేశారు. ఈ ఉత్తరువు ఆగస్టు 7 ఉదయం 6 గంటల నుంచి గంటల పరకు అమల్లో వుంటుంది.

UPSC — Advt. No. 31

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS

1 One Dir to be redesignated as Adviser (Information System) DGTD Deptt of Indstrl Dev (*Post temp likely to continue indef*)
Pay Rs. 1800-100-2000 (Pre-revised) Likely to be revised to Rs 2000-125/2-2500 Age Not exceeding 50 yrs. EQ: (i) Master's deg in Stats or Maths/Econs/Com (with Stats) or Computer Sc/Operations Res or Business Admin (Control & Inform System) or deg in Engg (ii) 8 yrs exp in collection, analysis & interpretation of data relating to Industry/Sc/Tech or related fields out of which 3 yrs in design, dev or organising computerised informn, storage & retrieval system.

2 Two Posts in Gr II—Jt Dirs Indian Statistical Service Deptt of Personnel & Admin Reforms (*Post temp likely to continue indef*). (*1 post resvd for SC*)
Pay Rs. 1500-60-1800 Age Not exceeding 45 yrs. EQ (i) II Cl Master's deg in Stats or Maths or Econs or deg with Maths or Stats as a subject plus a recog dip obtained after 2 yrs post grad trg in Stats. (ii) 8 yrs exp in Stat work/investigation/ Res in recog instns or Govt deptts or commrcl concerns of repute. (iii) Evidence of original res or field work (Stat Survey report)

3 One Dy Dir, Military Farms, Def Min. (*Post temp likely to become pmt*).
Pay Rs. 1500-60-1800 (Revised) Age: Not exceeding 45 yrs. EQ: (i) II Cl Master's deg in Agri with specialisation in Agronomy or Animal Husb or Dairying or Agric of I.A.R.I. in any of the above sections. (ii) 12 yrs exp in respon position in an agrl/Dairy Instt or a large farm incl Cattle Fattening/Dairy. (iii) Res or specialised advanced trg in Dairying, Animal Husb & Farm Mngment.

4 One Specialist (Soil Testing & Soil Fertilisers Use) Agri & Irrig Min. (*Post temp likely to continue*).
Pay: Rs. 1300-50-1700 (Revised). Age: Not exceeding 60 yrs. EQ: (i) II Cl Deg in Agri or Sc with Chemistry as one of the subjects. (ii) Post-grad trg in Soil Sc/Agrl Chemistry (iii) 10 yrs exp of res in Soils & Fertilisers, incl exp in establishing soil testing labs & operating a soil testing service

5. One Asstt Draftsman (Hindi), Official Language (Legislative) Commn, Law Min (*Post temp likely to continue indef*) (*Resvd for ST failing for SC & failing both unresvd*) Pay: Rs. 1200 50 1600 (Revised) Age Not exceeding 45 yrs. EQ (i) Shd have 7 yrs exp as a member of a State Judicial Service, or 7 yrs exp in a superior post in the Legal Deptt of a State or 7 yrs exp in legal affairs or of statutory drafting or translation of statutes, rules & regulations in the Central Govt or 7 yrs exp as a qualified legal practitioner or as a teacher of law. (ii) Adequate proficiency in Hindi.

6. Four Cost Accounts Offcrs in the Central Cost Accounts Pool, Finance Min. (*Posts temp likely to continue indef*). (*1 post resvd for SC failing for ST*). (*1 post resvd for ST failing for SC*). Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: Accountancy qual recog for enrolment in Register of Members maintained by the Council of the Instt of Chartered Accountants of India or the Final Exam of the Instt of Costs & Works Accountants, London or Indian Instt of Costs & Works Accountants, Calcutta. 7 yrs pract exp in Cost Accounting in a Govt or Indstrl Orgn.

7. One Pathologist, Health & F.P. Min. (*Post temp likely to continue indef*). (*Resvd for SC failing for ST*).
Pay: Rs. 1100-50-1600-EB-60-1800 (Revised). N.P.A. 1 to 3 stages=Rs. 300; 4 to 6 stages=350; 7 to 9 stages=400; 10 to 12 stages=450 and 13 to 14 stages=500 p.m. Age: Not exceeding 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad qual in Pathology e.g. M.D. (Path.), M.D. (Path. & Bact.); M. Sc. (Path.); M. Sc. (Path. & Bact.); Ph. D. (Path & Bact.); D. Sc. (Path. & Bact.); DCP; DPB; D (Bact.) or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality in case of post-grad deg holders & 5 yrs work in respon position connected with the speciality in case of dip holders.

8. Two Asstt Dirs of Trg, DGE &T, Labour Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 1100-50-1600 (Revised). Age: Not exceeding 40 yrs. EQ: (i) Deg in Instrumentation Engg/Tech. (ii) 5 yrs exp subsequent to graduation in supervisory capacity in a workshop or factory or concern of repute engaged in prod or in teaching in recog tech instn. (iii) Admin exp.

9. One SSO-II, Naval Physical & Oceanographic Lab, Cochin, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl Deg in Elect Engg/Communication Engg. 2 yrs exp on computer software design.

10. One SSO-II, Gas Turbine Res Estt, Bangalore, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl Deg in Mech Engg/Metallurgy. 2 yrs exp in the Materials Sc with particular ref to gas turbine materials.

11. Seven SSOs-II, Deptt of Def Prod, Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: II Cl M. Sc in Chemistry. 2 yrs exp in quality control in production/testing in Explosive/Rubber/Plastic/Paints or textile materials.

12. Four SSOs-II, Def Electronics Res Lab, Hyderabad, Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Pref below 30 yrs. EQ: (i) II Cl Bachelor's Deg in Telecom Engg or M.Sc (Physics) with Electronics as one of the subjects. *For Cat I (1 post)*:- (ii) 2 yrs exp in the design & dev of V/UHF Communication Circuits & Frequency synthesizers for microwave receiving systems. *For Cat II (1 post)*:- (ii) 2 yrs exp in the design & dev work in the field of electronically tunable devices for microwave receiving systems. *For Cat III (1 post)*:- 2 yrs exp in design & dev of digital circuits for microwave receiving systems. *For Cat IV (1 post)*:- (ii) 2 yrs exp in the design & dev of broad-band microwave antennas.

13. One lecturer in Economics, N.D.A., Kharakvasla, Def Min. (*Post temp*). (*Resvd for SC failing for ST*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 plus Rs. 150/- Special Allowance. Age: Not exceeding 40 yrs. EQ: Good academic record with II Cl Master's deg in Econs. 2 yrs teaching/res exp.

14. Three Lecturers in Pol SC, Deptt of Social Sciences, N.D.A., Kharakvasla, Def Min. (*Posts temp*). (*2 posts resvd for SC failing for ST & 1 post resvd for ST failing for SC*).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300 (Revised). With Special Allowance of Rs. 150 p.m. Age: Not exceeding 40 yrs. EQ: Good Academic record with II Cl Master's Deg in Pol Sc. 2 yrs teaching/res exp.

15. One Medical Supdt, I.D. Hospital, Municipal Corpn of Delhi, Delhi. (*Post pmt*).
Pay: Rs. 600-40-1000-EB-50-1300 plus NPA @ 50% of pay subject to a maximum of Rs. 600 p.m. Age: Not exceeding 45 yrs. Relaxable for Govt servants & Delhi Municipal Corpn employees. EQ: (i) A recog medical qual. (ii) Post-grad quals in Medicine, e.g., M.D., M.R.C.P., Ph.D. (Med), M.Sc. (Med) M.Sc. (Medicine) (Nagpur) or L.Med (Dublin) or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality for post-grad deg holders & 5 yrs work connected with the speciality for post-grad dip holders.

16. One Staff Surgeon, Health & F.P. Min. (*Post pmt, apptt on temp basis*).
Pay: Rs. 600-40-1000-EB-50-1300 plus NPA @ 50% of pay subject to a maximum of Rs. 600/- p.m. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical quals. (ii) Post-grad quals in Medicine e.g. M.D., M.R.C.P., Ph. D. (Medical), M.Sc. (Medical), M.Sc. (Medicine) (Nagpur) or L. Med. (Dublin) or eqv. (iii) 3 yrs work in respon position connected with the speciality for post-grad deg holders & 5 yrs work in respon position connected with the speciality for post-grad dip holders.

17. Forty Asstt Surgeons, Health & F.P. Deptt. Govt of Pondicherry. (*Posts temp likely to be retained on pmt basis*). (*11 posts exclusively resvd for SC*). (*6 posts resvd for ST failing for SC*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: (i) A recog medical qual. *Or* M.D. from France *Or* Medicin Local. (ii) Completion of compul rotating internship.

18. One School Medical Offcr, All India Instt of Hygiene & Public Health, Calcutta, DGHS., (*Post pmt, apptt on temp basis*).
Pay: Rs. 650-30-740-35-880-EB-40-960 plus NPA @ Rs. 150/- p.m. upto the pay of Rs. 880/- & @ Rs. 200/- p.m. beyond that. Age: Not exceeding 30 yrs. EQ: A recog medical qual.

19. One Asstt Legal Adviser, Land & Building Deptt, Delhi Admn, Delhi. (*Post pmt, apptt on temp basis*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: (i) Deg in Law. (ii) 5 yrs exp as a Legal practitioner. *Or* 5 yrs. exp in Legal work in a Govt office.

20. Three Marketing Offcrs Group II, D'Te of Marketing & Inspection, Agri & Irrig Min. (*1 post pmt, apptt on temp basis & 2 posts temp likely to continue indef*). (*1 temp post resvd for SC*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (Revised). Age: Not exceeding 35 yrs. EQ: Deg in Vet Sc. 2 yrs exp in the field of Merketing of Livestock & Livestock products incl Coop Marketing.

21. One Asstt Soil Chemist, Central Ground Water Board Faridabad. (*Post temp likely to continue*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. EQ: Master's deg in Chemistry or Soil Sc or Agril chemistry or Agri or Assoc I.A.R.I. in Soil Sc & Agril Chemistry. 2 yrs res exp in Soil Chemistry as applied to Soils & Fertilizers as evidenced by published papers.

22. One J.S.O., Def Scientific Informn & Documentation Centre Delhi, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl Master's deg in Maths/Physics/Chemistry with dip in Japanese Language. *Or* II Cl Bachelor of Sc deg with Maths/Physics/Chemistry Dip in Japanese language.

23. One J.S.O., Def Scientific Informn & Documentation Centre, Delhi, Def Min. (*Post temp likely to continue indef*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs. EQ: II Cl Master's deg in Maths/Physics/Chemistry with Dip in French Language. *Or* II Cl Bachelor of Sc deg with Maths/Physics/Chemistry as one of the subjects, with 3 yrs advanced Dip in French Language.

24. Two J.S.Os., Naval Sc & Tech Lab, Vishkhapatnam, Def Min. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Pref below 30 yrs EQ: *Cat I (1 post)*:- (i) II Cl Deg in Elect Engg with specialisation in Electronics (ii) Exp in Design & Dev of Electro Hydraulic Control Systems. *Cat II (1 post)*:- (i) II Cl Deg in Elect Engg, with specialisation in Control Systems. (ii) Exp in the Design & Fabrication of equipment for Simulation Studies of Control Systems.

25. One Asstt. Dir, GR II (P & D), Office of Textile Commissioner Com Min. (*Post pmt, apptt on temp basis*). (*Resvd for ST, to be unresvd if no ST available*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: (i) Deg in Textile Tech/Textile Manfctr. (ii) 2 yrs exp of work connected with mngment & running of textile mills of which a yr in spinning or weaving. *Or* 2 yrs exp in Govt Deptt dealing with Inspection/Appraisement of Textile Mills stores.

26. One Asstt. Dental Surgeon, Health & F.P. Deptt, Govt of Pondicherry. (*Post temp likely to continue & be retained on pmt basis*). (*Resvd for SC*).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: A qual included in Part I & II of the Schedule to the Dentist Act 1948 or a Dental qual approved by the Dental Council of India. Must be registered with Dental Council.

27. Two Jr Town Planners, Town & Country Plng Deptt, Panaji, Govt of Goa, Daman & Diu. (*Posts temp likely to continue indef*).
Pay: Rs. 400-400-450-30-600-35-670-EB-35-950 (Pre-revised). Age: Not exceeding 35 yrs. EQ: Deg in Regional/Town Plng. 2 yrs exp in a plng or architectural office.

28. Four Investigators GR I (3 in the Economic Discipline & 1 in the Statistical Discipline), Labour Bureau, Labour Min. (*Posts temp likely to continue*). (*1 post in the Economic Discipline resvd for SC, to be unresvd if no SC/ST available*). (*2 posts in the Economic Discipline resvd for ST, to be unresvd if no ST/SC available*).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. EQ: II Cl Master's or eqv Hons Deg in Stats, Maths with Stats, Econs, Com or Social Work (with specialisation in labour problems). 2 yrs. exp. in the collection of data & their analysis in a recog instn carrying on investigations in social & economic problems.

29. One Asstt Emp Offcr DGE&T, Labour Min. (*Post temp likely to continue*).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not

గంటల పంచాంగం

శ్రీ రాక్షస నం. ఆషాఢ బహుళ దశమి
1975 ఆగస్టు 2 శనివారం
బహుళ దశమి తె 4—05, కృత్తిక సా. 4—07, వర్జ్యం లేదు.
1975 ఆగస్టు 3 ఆదివారం
బహుళ ఏకాదశి తె. 3—23, రోహిణి సా. 4—31, వర్జ్యం ప. 8—23 ల 10—01కు. వర్జ్యం లే. 10—01 ల 11—35 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవరయప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ రాక్షస సం. ఆషాఢ బహుళ దశమి
శనివారం

ఇరవయి అంశాల ఆర్థిక పథకం అమలు

"ఇరవయి అంశాల ఆర్థిక పథకం" నకు మంగళం అమలు కావటానికి రాష్ట్రప్రభుత్వం కొన్ని ప్రత్యేకమయిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలుసుకోవచ్చు. వికయదారులు తమ సరుకుల ధరల జాబితాలని, నిలువల వివరాలని ప్రదర్శించాలి వరి సేకరణలక్ష్యం తొమ్మిదిలక్షల టన్నులయితే ఇప్పటికే 8.2 లక్షల టన్నులయితే ఇప్పటికే 8.2 లక్షలు సేకరింపబడ్డాయి. పెద్ద వ్యవసాయదారులు, అంటే పది ఎకరాలపయిగా వరి సాగుబడికలవారు లేదా వంద క్వింటాలుల వరి కలవారు, ప్రతివారా తమ నిలువల వివరాలు అధికారులకి తెలియచెయ్యాలి. ప్రభుత్వదారు న్యాయమయిన ధరం అంగళ్లకి తాము సరఫరాచేసే బియ్యం ధరని క్వింటాలుకి రెండు రూపాయలు తగ్గించారు. కొంచెం మెరుగు సరుకు బియ్యం ధరలు క్వింటాలుకి కనీసం పదిరూపాయలు పడ్డాయని తెలుస్తోంది. పరిపాలనలో పారదర్శకతకోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కూడా తెలుస్తోంది. భూసంస్కరణలకి సంబంధించిన పరిపాలనా చర్యలు, బలహీనవర్గాలు మొదలయిన వారికి ఇళ్ళస్థలాల కేటాయింపు, బలవంతపు కూలీ నిషేధం, గ్రామప్రాంతాలలో ఋణాలనుంచి విముక్తికి తగిన కార్యక్రమాలు, కనీసపు వ్యవసాయ కూలీ చట్టాల సవరణలు, నీటి పారుదల సౌకర్యం విస్తరణ, సూపర్ థర్మల్ కేంద్రాల ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెంపుదల, చేనేత మగ్గాల అభివృద్ధి పథకాలు, జనసామాన్యానికి వస్త్రం సరఫరా, నగరాలలో భూపరిస్థలాని సమాజం కోసం వినియోగపరచటానికి చట్టాలు, పన్నులు సిగగొట్టేవారిమీద చర్యలు, దొంగ రవాణాదారుల అస్తుల వశీకరణానికి తగిన శాసనాలు, పెట్టుబడి విధానాలని తేలిక చెయ్యటం, విగుమతి లైసెన్సుల దుర్వినియోగాన్ని అరికట్టటానికి కావలసిన పనులు, పరిశ్రమలలో కార్మికులు పాలుగొనటానికి పథకాలు, రోడ్ రవాణాకి దేశం అంతటికీ సరిపడే పర్మిట్ పథకం, ఆదాయంపన్ను పరిమితి ఎనిమిదివేలరూపాయలకి హెచ్చింపు, విద్యార్థుల హాస్టెళ్లకి కంట్రోలు ధరలకి సరుకు సరఫరా, విద్యార్థులకి సరసమయిన ధరలకి పుస్తకాలు మొదలయినవి అందించటం, ఎస్టేంట్స్ చట్టం చక్కగా అమలు కావటానికి తగిన చర్యలు—ఇవన్నీ ప్రధాని ఇరవయి అంశాల పథకంలో కనిపిస్తాయి. రాష్ట్రప్రభుత్వంవారు తమకి సంబంధించిన వంతవరకు ఈ పథకం లక్ష్యాలు నెరవేరటానికి కృషి చేస్తున్నారని తెలిపే సమాచారాన్ని ప్రజలకి అందచేస్తున్నారు. ఈ సంవత్సరం రాష్ట్రప్రభుత్వం రెండున్నరకోట్ల రూపాయలు ఇళ్ళస్థలాలమీద వెచ్చిస్తుందని భావింపబడుతోంది. కేంద్రాన్ని ఇదే మొత్తం ఇవ్వమని అడగడంకూడా జరిగింది. రాష్ట్రంలోని నీటిపారుదల సౌకర్యాలని ఏడు లక్షల ఎకరాలకి లభించేట్టు చెయ్యవచ్చునని రాష్ట్రప్రభుత్వంవారు వెల్లడిస్తున్నారు. అయిదవ పంచవర్ష ప్రణాళిక కింద పదమూడు వందల డెబ్బయి మెగావాట్ల విద్యుచ్ఛక్తి తయారు కావటానికి వీలు ఉంది. దీనికోసం రాష్ట్రప్రభుత్వం అదనంగా కేంద్రాన్ని పన్నెండు కోట్ల చిల్లర రూపాయల సహాయం అడిగినట్లు తెలుస్తోంది. పరిపాలన సక్రమంగా జరిగినంతకాలం, కావలసిన వనరులు సకాలంలో లభించినట్లు జరగటానికి అవకాశాలు అధికంగా ఉంటాయి.

పంచమ స్కంధము 150

భువన మోహిని మహిమ

ఆ అపార తపోనిధి ఆ మొరపు ఒకింతసేపాలోచించి అల్లన నవ్వి కరుణాపూరిత స్వరంతో ప్రసంగించాడు.

సురథ మహీనాథా! భువనా స్త్రీనిని నేనే నాకు సమయంలో సంహరించకపోయిన ఎడల నీ గతి ఏమై వుండేది? పట్టి రణగుణ ప్రధానుడవు నీవు. ఇనుకనే నీ రింతటి గర్వము, కండకావరము బలిసినవి. అయినా నే నెంతటివాడనో రవంత గురుతించుకోవలదా?"

నాటితి ఆ దోరణి విని మరింత రెచ్చిపోయి "ఏమేమీ? నీ ఒక్కడవేనా ఆ మధుకైటభులు నెదిరించి మట్టుపెట్టినది? నీ కాతరుణంలో ఆ పరాశక్తి తోడు వడలేదా? ఆ దేవి శక్తివల్లనేకదా నీవా మధుకైటభులు నవలీలగా రూపుమాపినది? ఈ తీరులో అహంకరించి నిందించడానికి నీకు నోరెట్లు వచ్చినది? రవంతైనా ముందు వెనుక లాలోచించుకోనక్కరలేదా? సిగు లేదా?" అని ఎలుగెత్తి గరిచాడు.

శివలింగ ప్రాదుర్భావము

హరిబ్రహ్మ లా విధంగా దురహంకారాలతో మైమరచి వాదులాడుకుంటున్న తరుణంలో సుదీర్ఘమైన శివలింగ మొకటి వారి నడుమనుండి ప్రభవించి "నారాయణ చతుర్వదనులారా, ఒండొరుల అత్యధికతవై ఏల మీకీ వృథా వాగ్వాదము? నిష్పక్షపాతంగా మీ కిరువురికి నే నిష్పుడొక పరీక్ష నిర్వరచబోతున్నాను. దీనిలో నెగి నవారే మీ ఉభయులలోను అత్యధికులు. ఇదిగో ఇప్పుడే నముద్భవించిన ఈ నాలింగానికి ఆది గాని అంతంగాని కనుగొని మున్ముందుగా ఇచ్చటికి చేరుకున్నవారే మీలో అత్యధికులు. దీనికి మీ కంగీకారమేనా?" అని హెచ్చరించినది.

దానికి వా రిరువురు వెనువెంటనే అంగీకరించారు. శ్రీహరి సత్వరమే పాతాళం వైపు దిగిపోయి ఆ లింగం పుట్టిన మూలస్థానాన్వేషణ కుపక్రమించాడు. పరమేష్ఠి మరుక్షణంలోనే అంబరం వైపు ప్రస్థానం ప్రారంభించాడు. అయితే శ్రీమన్నారాయణునికి ఎంతగా లోతుపరికి దిగిపోయినా ఆ లింగోత్పత్తి స్థానం పొడకట్టలేదు. దాని ఆది కనుగొనగలవన్న ఆశ ఆ దేవాధిదేవునిలో పూర్తిగా అంతరించినది. ఆతడిక చేయగలిగిన దేదీ లేక మిక్కిలి ఖిన్నుడై అచ్చటనే పదిరిలపడి అనేక నిధాల కంపరించాడు.

ఇక ఆ బ్రహ్మ ఆంబరవీథిలో లోపలికి ఎంతగా హెచ్చుకుని పోయినా ఆ లింగాగ్రం సాడకట్టలేదు. తానిక దాని అంతం కనుగొనవాలనని నిశ్చయించుకుని తన అశక్తతకెంతో లజ్జించి దుస్సహ చింతాక్రాంతుడై ఉసూరుమని నిట్టూర్చి ఒకచోట పదిరిలబడ్డాడు. మరికొంత సేపటికి దైవికంగా ఆ లింగమూర్తి నీవాది నుండి జారిపడుతున్న మొగలి పూహొకటి కనిపించినది. విరించి దానిని స్వీకరించి సాక్షిగా తనకా ఆవత్కాలంలో సాయపడవలసినదని ప్రార్థించి రవనాధుడున్న నెలవు చేరుకుని ఆ పరీక్షలో తానే నెగ్గినట్లు సగర్వంగా ప్రకటించాడు.

శ్రీహరి ఆ దిగ్విజయ వార్త విని తన కన్నులే తాను నమ్మలేక, ఆ మొగలిని చూచి "కేతకీ! ఈ కమాలాసనుడు యదార్థంగా ముక్కంటి శీర్షం కనుగొనెనా? ఆ శిరస్సు మీద అమరు దివ్యరేణువులు పూజ చేసిన పుష్పమవేనా నీవు?" అని ప్రశ్నించాడు. ఆ మొగలి ఆ ప్రశ్న మీద ఒకింతైనా తొణకక బెణకక "అవును, కనుగొన్నాడు. ముమ్మాటికీ నిజమే" అని పచ్చి అబద్ధంతో ప్రత్యుత్తర మిచ్చినది.

అయితే వానుదేవుడు దాని మాట నమ్మలేక "మొగలీ, లోకంలో పాపాత్ములు కొందరు సామ్ము మీది విసరిన శపథంతో కూటసాక్ష్యాలిస్తున్నారు. అదే విధంగా నీ వసత్యసాక్ష్యానికి ఒడిగట్టుతున్నావు. నీ మాట నేనెంత మాత్రము నమ్మలేను. ఈ విషయమై నాకీ శివదేవుని సాక్ష్యమే శిరోధార్యం కాగలదు" అని తన నిశ్చితాభిప్రాయం వ్యక్తీకరించాడు.

హరదేవుడు దంతలోనే ఆ లింగంలో అద్భుతుడై నిలిచి "శ్రీనాథా, ఈ మొగలి పువ్వు వట్టి అసత్య సాక్ష్యమే వక్కాణించినది. ఇది నా శీర్షం నీవాది నుండి జారి నేల మీద పడుతున్న తరుణంలో మధ్యే మార్గంలో విరించి దీనిని చేజిక్కించుకుని కూట సాక్ష్యం చెప్పవలసినదని ప్రేరేపించాడు. అంతేగాని ఆతడు నా శిరస్సు నైపైనా మాడనే లేదు" అని యదార్థం వక్కాణించాడు. మరు నిమేషంలోనే కోపోద్రిక్తుడై మొగలి పువ్వు నుద్దేశించి "కేతకీ, నీ వసత్యం పలికి అపవిత్రత కొనితెచ్చుకున్నావు. ఇందువల్ల ఇప్పటి నుండి నీకు నా పూజారత లేకుండు గాక!" అని శపించాడు. అప్పటి నుండి మొగలికి శివార్చ నార్హత తొలగిపోయినది. బ్రహ్మదేవు డటుపిమ్మట నందిసతం మరి పైకెత్తరేక అదే తీరులో తన లోకానికి తరలిపోయినాడు. శ్రీయఃపతి వైకుంఠంలో ప్రవేశించాడు.

ఆ మహాముని తిరిగి ప్రసంగించాడు. "సురథ మహారాజా, ఈ వృత్తాంతం వల్ల ఆ హరిబ్రహ్మలే భువనమోహిని ఆ పరాశక్తి మాయాజాలంలో చిక్కుకుని పసిబాలుర వలె కలహించిన సంగతి చక్కగా ఆకళించుకున్నావు గదా! అట్టి మహితాత్ములే మహామాయా వ్యామోహితులైనప్పుడు నీవా తిరువురు ఆ జగదంబిక మాయాజాలంలో చిక్కుకున్నప్పుడు దీనిలో వింత ఏమి వున్నది? ఆ జగదధీశ్వరి మాయ కదీనులై బ్రహ్మాదులే తమ తమ లోక సంరక్షణాది కృత్యాలాచరిస్తున్నారు. ఎంతెంతటి విజ్ఞాన నిధులు పూదయాలయినా ఆ జగన్మోహిని అపార మాయా మహిమ వల్ల ఇట్టి మోహజాలంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నవి.

ఆ జగద్ధాత్రి ఒక్కతె మాత్రమే తన మాయ కలీతురాలయి, సర్వ స్వతంత్రురాలయి లోకాన్ని సృజించి, పరిపాలించి, సంహరిస్తున్నది. ఆ చల్వతిత్తి, స్వరూపస్వభావాదులన్నీ చక్కగా లోతుగా అవగాహన చేసుకుని అచంచల భక్తి ప్రపత్తులతో అర్చించిన భక్తులెల్లరు ఆ దేవి మాయ కేమాత్రము లోనుగాక సదా సమస్త శుభాలు అవలీలగా చేజిక్కించుకోగలరు."

సురథ భూమాని ఆ సదుపదేశం విని ఆ జగదంబిక స్వరూపంతో బాటు పూజా విధానం సర్వము సాంగోపాంగంగా వివరించవలసినదని అంజలి ఘటించి వేడుకున్నాడు. ఆ మహాముని తిరిగి సవిస్తరంగా వ్యాఖ్యానించాడు.

మహారాజా, ఆ పరాశక్తి స్వరూపం బ్రహ్మాండంలో అంతటా నిండి వెలుగొందుతున్నది. ఆ దేవి సంకల్పించినంతలోనే సమస్త భువనాలు జనించి పెంపొంది అస్తమిస్తున్నవి. ఆ కరుణాతరంగిణి అర్చనా విధానం వివరిస్తున్నాను. చక్కగా చిత్తంలో హత్తించుకుందువు గాక! ఆ దేవీమూర్తి పూజవల్ల సర్వ సన్మంగళ సంపత్తి అవలీలగా కరతలామలకం కాగలదు.

(సశేషం)



ఉక్కు పరిశ్రమ కార్మికులకు కొత్త వేతనాలు: 74 సెప్టెంబరు నుంచి అమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఉక్కు పరిశ్రమ కార్మికులకు కొత్త వేతన స్కేళ్లను సవరించే ప్రక్రియ సంఘం ఆమోదించింది. ఈ నిర్ణయం 1974 సెప్టెంబరు 1వ తేదీనుంచి అమలులోనికి వస్తుంది. అప్పటి నుంచి నాలుగేళ్లపాటు అమలులో ఉంటుంది. ఉక్కు పరిశ్రమలో 225 వేల మంది కార్మికులు ఉన్నారు.

ఈ నిర్ణయం ప్రకారం కార్మికుల కనీస మూలవేతనం రు. 200 నుంచి రు. 300కు పెరుగుతుంది. ఈ పెరుగుదల పంట రూపాయలు కరువుభత్యం నుంచి వచ్చి కలుస్తుంది. ఇప్పుడు కనీస వేతనం (డి. ఎనిమిదో) రు. 383 నుంచి రు. 393 అవుతుంది. ఇదిగాక కనీసం రు. 18 గాని, ఒక ఇంక్రిమెంటు గాని ఏది ఎక్కువ అయితే అది కలుస్తుంది.

కొత్త వేతనాలు, ఇతర సౌకర్యాలు కలుగజేయడానికి ప్రభుత్వం, ప్రయివేటు రంగాలలోని ఉక్కు పరిశ్రమలకు రు. 26 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ మొత్తాన్ని వినిమయ దార్లనుంచి రాబట్టడం జరగదనీ, అధికోత్పత్తి సాధన ద్వారా రాబడతారనీ భారత ఉక్కు సంస్థ డైరెక్టర్ శ్రీ ఆర్. డి. బిర్లా మీడియా చెప్పారు. ఈయన సమీప సంప్రదింపుల సంఘం కన్వీనర్ కూడా.

రు. 1.13 లక్షల బంగారు బిస్కత్తులు

సింహళ విమానంనుండి స్వాధీనం

మద్రాసు, ఆగస్టు 1: ఏర్ సిలన్ విమానం నిన్న ఉదయం యిక్కడ మీనంబాకం విమానాశ్రయంలో దిగినప్పుడు దానినుండి రు. 1.13 లక్షలు విలువచేసే బంగారు బిస్కత్తులను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బంగారంలో కొంత విమానం టాయిలెట్ లో ఎవరో వుంచి స్వాధీనం చేసుకున్నారు. తక్కింది 'సీవిగేట్' పీలు క్రింద దాచివుంచినారు.

విమాన సిబ్బందిలో ఒకరిని, ఏర్ లింగ్సు రాలాకు యిక్కడి ఒక ఉద్యోగిని నిర్బంధం లోకి తీసుకున్నారు. దర్యాప్తు జరుగుతోంది.

ఉదయం 11—55 కు యిక్కడి నుండి కొలంబో బయలుదేరవలసిన ఆ విమానం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరి వెళ్లింది.

నిర్బంధంలోకి తీసుకోబడిన ఆ వ్యక్తి మరుడు శ్రీలంక జాతీయుడనీ, యీ విషయం స్థానిక శ్రీలంక డిప్యూటి హై కమీషనర్‌కు తెలియ జేయడమైనదని 'ఏర్‌సిలన్' అధికారి ఒకరు చెప్పారు.

చిత్ర విచిత్రం

మంగళసూత్ర ధారణముహూర్తం

"జ హింద్" సత్యం చేసి ప్రతి పనికి గుర్తింపు, రాణింపు వుంటుంది.

అందరినీ తన మంచితనంతో, నిజాయితీతో ఆకర్షించే సామర్థ్యం సత్యం గారికి వున్నది గాబట్టే, అతడొనరించే కార్యక్రమాలకు జనం ఎక్కువగా వస్తారు.

ఈ మధ్య సర్వంగారి కుమార్తె సౌందర్య సుపాదె భవనం బయిగిండి.

12 వ తేదీన, ముహూర్తం 14 అని నిర్ణయించబడింది. రెండు రోజులు వ్యవధి కూడా లేదు. అయినా, కావలసిన వాళ్ళందర్నీ ఆహ్వానించారు.

ఆత్మీయులు, ఆప్తులు, బంధువులు, స్నేహితులు, సినిమారంగ ప్రముఖులు, పత్రికేయులు, దాదాపు మూడువేల మంది వివాహ ముహూర్తానికి వచ్చి, వధూవరులను ఆశీర్వదించి, సత్యంగారి నందును అరగించి వెళ్ళారు.

సత్యంగారి కుమార్తె సౌభాగ్యవతి జలజకు పంగళసూత్రధారణ చేస్తున్న అల్లుడు చిరంజీవి భరద్వాజార్కుల ఎంతో అందమైన జంటగా అగుపిస్తున్నారో యీ పెండ్లి పోటో చెప్తుంది.

--శ్రీనివాస్.

మాడూరి సమస్య

(10 రు. బహుమతి పొందినలేఖ)

వేమర్పాడు సమస్య

వేసవిసంటలోనే (దాళ్వా) ములక వచ్చింది. ఇంక వర్షాకాలం పంట సంగతి చెప్పక్కర్లేదేమో! ఇదీ మా వూరిసమస్య.

(రైతుబిడ్డ) రాజేశ్వరరావు, వేమర్పాడు, కైకలూరుతాలూకా, కృ. జి.

ద్రాక్షారామం కొరత

19000 పయిన జనాభా. దక్షిణ కాశి అని పేరు. మా వూరికి ప్రభుత్వం ప్రాథమిక వైద్యశాల లేదు.

డి. ప్రసాద్, డి. సుబ్బారావు కుమారుడు, కార్యనిర్వహణ అధికారి, గ్రామ పంచాయతీ, ద్రాక్షారామం, తూ.గో.జి.

అల్లంపురం సమస్య

మా వూరికి బస్సు ప్రయాణికులకి షెల్టరు లేదు.

కడకట్ల వెంకట రామన్న, అల్లంపురం, తా. ప. గూ. తాలూకా, ప. గో. జి.

రాశిఫలం

2-8-1975 శనివారం
శక నం. 1897 శాలివాహన సూనం 11

* మేషం : కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.
* వృషభం : మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది.
* మిథునం : వృత్తిలో శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. అధికవ్యయం జరుగుతుంది.
* కర్కాటకం : వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.
* సింహం : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.
* కన్య : అనుకూలమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది.
* తుల : మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. ఉద్యోగంలో శ్రమకు గురి కాగలరు.
* వృశ్చికం : మీ ఆలోచనలు ఫలించగలవు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
* ధనుస్సు : వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.
* మకరం : మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధి సాధిస్తారు. మిత్రుల సహాయం లభిస్తుంది.
* కుంభం : బంధువులకు సహాయంచేస్తారు. మీ కార్యక్రమాలు అడ్డుపడిగా ఉంటాయి.
* మీనం : వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.

-మహేష్]

పొట్టికథలు

నూటముగ్గురు సంతానం

సుల్తాన్ మూడవ మురాద్ పదహారు, పదిహేడవ శతాబ్దాలలో టర్కీ సామ్రాజ్యానికి చక్రవర్తిగా ఉన్నాడు. అతనికి సుల్తానా బాఫో అనే భార్య ఉండేది. ఈమెని చూస్తే సుల్తాన్ తల్లి సుల్తానా వలిదేకి పడేదికాదు. తనకొడుకుకి అందమయిన బానిస పిల్లలని ఇచ్చి పెళ్లిచేసి కోడలు వలుకుబడిని తగ్గించాలని ప్రయత్నించింది.

బాఫో దీనికి ప్రతీకారంగా తనే సుల్తాన్‌కి అందమయిన బానిస పిల్లలని తెప్పించింది. ఆమె ఎందరో బానిస పిల్లలని కొనటంవలన అప్పటి బానిసల ధరలు విపరీతంగా పెరిగిపోయాయిట.

మురాద్‌కి 103 సంతానం కలిగారు. వీరిలో 47 మంది మాత్రమే అతని తరువాత కూడా జీవించారు. మురాద్ 1595 లో మరణించగా అతని కొడుకు మూడవ మహమ్మద్ సుల్తాన్ అయ్యాడు. సుల్తాన్ అవగానే మహమ్మద్ తన సందొమ్మిది సోదరులనీ చంపించాడు. ఈ సందొమ్మిది సోదరులలోనూ కొందరికి సలుకుబడికల బానిస ప్రియురాళ్ళు ఉండేవారు. మహమ్మద్ వీరిలో ఆరుగురిని గోనెలలో పెట్టి, ఆ గోనెలని కుట్టించి, అందరినీ బాస్పరస్ నదిలో పడెయ్యించాడు.

సౌరశక్తి వినియోగం: భారత్‌కు ఆస్ట్రేలియా సహకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: సౌరశక్తి వినియోగ రంగంలో అగ్రగామిగా వున్న ఆస్ట్రేలియా ఈ రంగంలో భారత్‌తో సహకరించేందుకు అంగీకరించింది.

సాంకేతిక, విజ్ఞాన శాస్త్ర శాఖ కార్యదర్శి శ్రీ వి. రామచంద్రన్ నాయకత్వాన భారత శాస్త్రజ్ఞుల ప్రతినిధివర్గం యిటీవల ఆస్ట్రేలియా వెళ్లినప్పుడు యిందుకు సంబంధించిన కార్యక్రమం ఖరారు చేయబడింది.

విజ్ఞాన శాస్త్రంలో రెండేళ్లు అమలుజరిగే భారత—ఆస్ట్రేలియా సహకారకార్యక్రమాన్ని ఉభయ దేశాల ప్రతినిధివర్గాలు కలిసి రూపొందించాయి. ఈ కార్యక్రమం గత మాసంనుండి అమలులోకి వచ్చింది.

వాణిజ్య బాంకుల పెట్టుబడులు

బొంబాయి, ఆగస్టు 1: ఆంధ్రప్రదేశ్ అస్సాం, హర్యానా, కర్నాటక, ఒరిస్సాతమిళనాడు ఈ ఐదు రాష్ట్రాలు వాణిజ్య బాంకులుండి తాము ఆ బాంకులలో వేసిన డిపాజిట్లమొత్తం కన్నా ఎక్కువ నిధులను తీసుకున్నాయి.

మహారాష్ట్ర, కేరళ, రాజస్థానులు తమ డిపాజిట్లకన్న తక్కువ మొత్తాలను తీసుకున్నాయి. ఈ రాష్ట్రాలు స్వీకరించిన నిధులు డిపాజిట్లలో 90 శాతం, 100 శాతంమధ్య ఉన్నాయి.

బీహార్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ—కాశ్మీరు, పంజాబు, ఉత్తరప్రదేశ్‌ల విషయంలో అవి స్వీకరించిన బాంకు నిధులు, వాటివద్ద నుండి వసూలు చేయబడిన బాంకు డిపాజిట్లలో 70 శాతం కన్నా తక్కువగా ఉన్నాయి.

1972—74 లో పెడ్యూల్డ్ వాణిజ్య బాంకుల పెట్టుబడులకు సంబంధించినసర్వేలో ఈ విషయాలు తెల్పబడ్డాయి. రిజర్వు బాంకు బులిటిన్ దీనిని ప్రకటించింది.

ఈ రెండేళ్ళకాలంలో బాంకుల మొత్తం పెటు బడులు రు. 2289 కోట్ల నుండి రు. 3407 కోట్లకు పెరిగాయి. 1974 మార్చిలో ప్రభుత్వ సెక్యూరిటీలలో బాంకుల పెట్టుబడుల వాటా 69.3 శాతం, 1972 మార్చిలో 72.5 శాతం వున్నాయి.

ఇటీవలి సంవత్సరాలలో బాంకులు రాష్ట్ర స్థాయిలో పెట్టుబడులు పెట్టడం బాగా ఎక్కువైంది.

వర్తకుని అరెస్టు

విశాఖపట్నం, ఆగస్టు 1: నిజయన రం వర్తకుడు బి. సత్యనారాయణను పైసా క్రింద గతవారంలో నిర్బంధించినట్లు నే డిక్కడ తెలియచేయడం జరిగింది. ఆయన ఇంటిమీద దాడిజరిపి అనుమతి లేకుండా నిల్వచేసిన 200 మూటల సిమెంటును అధికారులు పట్టుకున్నారని చెప్పారు.

అధిక వర్షాలవల్ల రు. 60 వేలు నష్టం

ఆనంతపురం, ఆగస్టు 1: ఈ మధ్య కురిసిన విపరీతమైన వర్షంవల్ల కూడేరు సమితిలో ముద్దలాపురం ప్రాంతమంతా జలమయమైపోయింది.

ప్రవాహంలో 35 ఇళ్లు కొట్టుకుపోయాయి. 65 కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారు. ఆహారధాన్యాలు, ఆస్థి, జంతువులు నీటిపాలయ్యాయి. నాటి సాపైరంతా వృథాఅయ్యింది. సుమారు రు60 వేలవరకు నష్టం వాటిల్లినట్లు అంచనా.

హైదరాబాద్, ఆగస్టు 1: గోదావరి నదిపై వెంటనే వనులు ఆటంకం కాకుండా జరుపవలసిన వాటి వివరాలుగూర్చి చర్చించడానికి ఆంధ్ర ప్రభుత్వ చీఫ్ ఇంజనీరు శ్రీ భాగవతుల గోపాలకృష్ణమూర్తి ఆగస్టు 4 వ తేదీన ఢిల్లీ వెడుతున్నారు. అధికారుల స్థాయిలో ప్రాజెక్టుల వివరాలు, గోదావరి నదిలో ఉన్న నీరు సమగ్ర సమాచారం తయారైన తర్వాత ముఖ్యమంత్రుల స్థాయిలో సభ జరుగుతుంది.

ఫ్రీ మార్కెటుకు, కంట్రోలు ధరలకు తేడా

ఆర్యా! పంచదార ఫ్యాక్టరీలో తయారయ్యే సరకులో 65 శాతమును గవర్నమెంటు వారికి వారు నిర్ణయించిన ధరలకు (ఈ ధరలు ఉత్పత్తి దారులకు నష్టాన్ని కల్గించేవా కూడా) సరఫరా చేయవలసి వుంటుంది. (ఇటీవల ఈ ధరలు ఇంకా తగ్గించిన సంగతి మనకు తెలిసినదే) ఈ విధంగా గవర్నమెంటువారు తీసుకొనిన పంచదారను మనము చౌక డిపో ద్వారా, రేషన్ కార్డులపై కిలో 1కి 2.15కు పంచి కల్గుచున్నాము. ఇది కంట్రోలు ధరగా భావించబడుచున్నది.

మిగిలిన 35 శాతం పంచదారను ఫ్రీ మార్కెటులో (ఆ నష్టాన్ని భర్తీ చేసికొంటూ) అమ్ముకొనవలసినదిగా ఉత్పత్తిదారులకు ప్రభుత్వము వారు ఆర్డర్లు యిచ్చియున్నారు. ఇటువంటి పంచదార మాత్రమే చిల్లర వర్తకులు అమ్ముకుంటారు. ఇది ఫ్రీ మార్కెటు పంచదారగా భావించబడుచున్నది. ఫ్రీ మార్కెటు ధర ప్రస్తుతము 100 కె.జి.ల బస్తా రు. 410 —లు కడన్నది అందువలన చిల్లర ధర రు. 4.20 ఉన్నది. ఈ పంచదార బ్లాకు మార్కెటు ధర కాదని గమనించాలి.

ఈ ధరల తేడా ప్రభుత్వము వారు కల్పించినదేనని వర్తకులను చీకటి వ్యాపారులుగా చూచే పద్ధతికి స్వస్తి చెప్పవలసిందిగా ప్రజలను కోరుచున్నాము.

చుండూరు మురళీకృష్ణమూర్తి, వెంకట నరసింహారావు కుమారుడు, ఆర్. అగ్రహారం, గుంటూరు—522003

లేఖలు

ల్యరగ పంపక పోవుట వంటి వాటివలన విద్యార్థులకు, పరీక్షలు జరుపుటలో ఉపయోగము కనిపించుట లేదు.

భాగవతుల వాగేశ్వరశాస్త్రి, కడలి రాజోలు తాలూకా, తూ. గో. జిల్లా.

మొగల్తూరు సమస్య

ఆర్యా, యిక్కడ మా వూర్లో పుత్యాల పల్లి చేపువరకు బస్సు వెళ్తుందని 4సం. నుండి అంటున్నారు. గాని వేయలేదు. సర్వీసులలో బస్సు గురించి సల్లంవారి తోట నుండి గాని తాయి గ్రెడ్స్ నుండి గాని బస్సు ఆగే, లాకుల దగ్గర నడిచివెళ్లే సరికి బస్సు వెళ్లిపోతుంది. కనుక తొందరలో ముత్యాలపల్లిరేవు వెళ్లే ప్రయత్నం చేయాలి.

ఎమ్. రాధాకృష్ణ, 8వక్లాసు, మొగల్తూరు, స.గో. జి.

అనువాదాలు

ఆర్యా, ఈ సంవత్సరం డిగ్రీ పార్టు2 ప్రశ్నపత్రాలలో కొన్ని సబ్జక్టులు ముఖ్యంగా బాటనీ, జూఆలజీ పేపర్లలో ప్రశ్నలు ఇంగ్లీషులో ఒకవిధంగా వుంటే తెలుగులో మరో విధంగా అనువదించుట జరిగినది. మేము ఇంగ్లీషు ప్రశ్న చదువుకొని దానికి సరియైన జవాబు వ్రాస్తిమి. మరికొందరు తెలుగు ప్రశ్న చదువుకొని దానికి సరియైన జవాబు వ్రాస్తిమి. ఒకే ప్రశ్నకు రెండు విభిన్న జవాబులు ఈ విధంగా వ్రాయుట జరిగినది.

బాటనీ ఇంగ్లీషులో గామిటోఫయిట్' అనివుంటే తెలుగులో "సిద్ధ బీజదము" అనివుంది. అట్లాగే జూఆలజీలో "ఎయిర్ బ్లాడర్" అనివుంటే తెలుగులో "వాయు కోశాలు" అని వచ్చింది. గామిటోఫయిట్ అన్న మాటకి నిజజనువాదము "సంయోగ బీజద దశ" కావున మేము దానికి సరియైన జవాబు వ్రాస్తిమి. అలాగే కొందరు 'సిద్ధ బీజద దశ" అని తెలుగులోని అనువాదమును చదువుకొని దానికి సరియైన జవాబును వ్రాసిరి. కావున అప్పుడిసరిగా విద్యార్థికారులు ఇంగ్లీషు ప్రశ్నను, తెలుగుప్రశ్నను రెండింటిని గణనలోనికి తీసుకోవలసినదిగా ప్రార్థించుచున్నాము.

యం.వెంకటనారాయణ, యం. వెంకటయ్య కుమారుడు, పెన్నం.

టెక్నికల్ బోర్డు పరీక్షలు

ఆర్యా! టెక్నికల్ బోర్డువారు నెలవు వంటి పరీక్షలు నిర్వహించుచున్నారు. కాని అది సక్రమముగా జరిపించుటలేదు. పరీక్షలు జరుపుటలో అనేక ఏర్పాయుములు వాయిదాలు సర్టిఫికేట్ల పంపటంలో జాప్యము, మార్కులు లిస్టు

కాజీపేటకు మరో బోగి

ఆర్యా! డోర్నకల్ నుండి ఇక్కడకు వచ్చే రైలులో హైదరాబాద్‌కు ఒకే ఒక బోగీ వుంటుంది. ఆ బోగీలో 40 సీట్లు మాత్రమే ఉంటాయి. కానీ కాజీపేట, వరంగల్ రామగుండంలకు వెళ్లే ప్రయాణికులు ఆ బోగీలోనే ప్రయాణం చేయవలసి ఉంటుంది. ప్రయాణికులకు సీట్లు చాలక నానా అవస్థలు పడుతున్నారు. అంతేగాక, ఈ సమయంలో చాలాసార్లు గలాభా కూడా జరిగింది. కత్తిపోట్లతో ఒకరిద్దరు మరణించాల్సి వచ్చింది. రైల్వే అధికారులు శ్రద్ధ తీసుకుని అదనంగా మరొక బోగీని కాజీపేట వరకైనా నడుపుటకు అవకాశం కలదు.

ఆర్. ప్రకాశరావు (కార్యదర్శి), శోభన్ కల్చరల్ యూనిట్, కూలీలైన్, కొత్త గూడెం (ఖమ్మం జిల్లా)

సవరణ

ఆయ్యా! 19—7—75 ఆంధ్రపత్రిక దినపత్రికలో నేను పంపిన లేఖను "వెంటనే అమలు సరచాలి"అను శీర్షికతో ప్రకటించినారు.

ఆ లేఖలోని మూడవ పేరాలో 4వ పంక్తి చివర "జారీ చేసి" అనుటకు బదులు "జారీ చేసింది" అని అచ్చైనది.

చావలిక

పి ఎ సి. అభిప్రాయాలు: కస్టమ్స్ అధికారి సవాల్

ఎల్. ఎల్. బి. ఫలితాలు

ఎల్. ఎల్. బి. 1, 2 సంవత్సరాల (అనుబంధ జాబితా) పరీక్షలలోనూ, 3 వ సంవత్సరం పరీక్షలోనూ ఈ క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

మొదటి సంవత్సరం

ఫస్ట్ డివిజన్:— ఎవరూ లేరు.

సెకండ్ డివిజన్:— 249 మాత్రం.

గ్రూపులలో క్రిందివారు ఉత్తీర్ణులైనారు

రోల్ నెం.	గ్రూప్స్	రోల్ నెం.	గ్రూప్స్
4	1	170	3
22	1	184	1
47	3	191	2 3
70	1	215	1 3
71	3	222	3
110	1	230	1 3
134	3		

2 వ సంవత్సరం

ఫస్ట్ డివిజన్:— లేరు.

సెకండ్ డివిజన్:— 339 425 431 441.

గ్రూపులలో క్రిందివారు ఉత్తీర్ణులైనారు:—

రోల్ నెం.	గ్రూప్స్	రోల్ నెం.	గ్రూప్
348	3	432	3
358	2	448	1
427	3	452	2

3 వ సంవత్సరం

ఫస్ట్ డివిజన్:— లేరు.

సెకండ్ డివిజన్: 620 మాత్రం.

గ్రూపులలో క్రిందివారు ఉత్తీర్ణులైనారు:

రోల్ నెం.	గ్రూప్స్	రోల్ నెం.	గ్రూప్
584	2	617	2

క్రింది అభ్యర్థుల ఫలితాలు (1 వ సంవత్సరం) నిలిపివేయబడినవి:

16, 19 249 58 224.

2 వ సంవత్సరం:— 440

అక్షర పట్టికలు అనుసరించివెంటనే బహిష్కరింపబడిన అభ్యర్థులు —

1 వ సంవత్సరం

34 63 97—1977 ఏప్రిల్— మే వరకు)

1, 3 సంవత్సరాలు

82 167 568— 1976 ఏప్రిల్ — మే వరకు.

అభ్యర్థులు జాబితాను రేపు తేదీ తరువాత ఆయా కళాశాల నుంచి పొందవచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: లోకసభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన 71 వ నివేదికలో ప్రకటించిన కొన్ని అభిప్రాయాలు సమాచారం కలకత్తా కస్టమ్స్ అధికారి శ్రీ గోవింద్ రాం శర్మ కలకత్తాలో సిటీ సివిల్ కోర్టులో దాఖలు చేసిన ఒక కేసు విషయాన్ని సభాపతి ఫిల్బిన్ నేడు లోకసభ దృష్టికి తెచ్చారు.

శ్రీ సిన్హా తమ కేసులో ఇంజక్షన్ ఉత్తర్వులను కోరలేదనీ తర్వలితంగా తమకు రు. 25 లక్షలు పరిహారం కూడా కోరారు.

ఈ కేసు సందర్భంగా సిటీ సివిల్ కోర్టు నుండి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌కు సమన్లు, కూడా అందాయని ఆయన అన్నారు.

రాజ్యాంగంలోని 105 (2) వ అధికరణ క్రింద యిలాంటి కేసు పెట్టడానికి వీలు లేదనీ, అందువల్ల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌కి తమ కంటిన్ సమన్లను ఉపసంహరించుకోవలసి వచ్చిందని సభాపతి సభకు యిచ్చారు.

సమన్లు పంపిన కోర్టుకు సరియైన రాజ్యాంగ పరిస్థితిని వివరించే నిమిత్తం ఈ కేసుకు సంబంధించిన న్యాయ తాము న్యాయ సంబంధిత శాఖకు సంపూర్ణమైనదని కూడా ఆయన పేర్కొన్నారు.

105 (2) వ అధికరణ, ఒక పార్లమెంటు సభ్యుడు పార్లమెంటులో చెప్పిన విషయాలకైనా, అతడి ఓటింగుకైనా కానీ, పార్లమెంటు కమిటీలో చెప్పిన విషయాలకైనా కానీ, పార్లమెంటు తాను నెలువడిన తీర్పు విషయంలోకా కోర్టులలోనూ కేసు పెట్టడానికి వీలులేదని స్పష్టం చేస్తున్నది.

కడదల్ పంచాయతీ సమితి స్థాయిలో ఉత్తమంగా ఎన్నిక

అమంగల్, ఆగస్టు 1. అమంగల్ పంచాయతీ సమితిలో కడగల్ గ్రామపంచాయతీ అన్నిటికన్న మేలైనదిగా నిర్ణయించ బడింది. నీటి దీపాలు, మంచి నీటిసరఫరా, మురుగు కాలువలు మున్నగు విషయాలలో విశేష శ్రద్ధ వహిస్తున్న ఈ పంచాయతీని మహబూబ్ నగర్ ఆర్. డి. ఒ. శ్రీ ఎస్. శర్మ, బి డి వో శ్రీ సి రామమూర్తి, డివిజనల్ పంచాయతి అధికారి శ్రీ గోపాలరెడ్డి ఇతరులు సందర్శించారు గ్రామ సర్పంచ్ శ్రీ బి శ్రీనివాస రెడ్డికి ఆర్ డి ఒ శర్మ 200 రూపాయల చెక్కును బహుకరించి పంచాయతీ కార్యకలాపాలను ప్రశంసించారు

ఈ స్కాలర్ విశ్వవిద్యాలయం: బి. ఏ. పార్టు II

అనుబంధ జాబితా

ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు:

ఫస్ట్ డివిజన్

12584 12687 13173 13601.

సెకండ్ డివిజన్

12566 68 69 81 82 83 85 91 12613 26 50 89 92 93 95 96 12899 12902 15 18 57 58 13411 13593 94 99 13600 13801.

పాస్ డివిజన్

12557 65 75 90 12633 49 90 12723 12903 16 17 21 56 59 72 13134 13410 13595 98.

ఈ క్రిందివారు కొన్ని కొన్ని సబ్జక్టులలో మాత్రం ఉత్తీర్ణులైనారు:

12570 సా. పా 71 సా. పై. 72 సా. పా 73 సా. పా 80 ఫి. పై 87 ఉర్దూ 88 ఉర్దూ 92 ఉర్దూ 12627 ఆర్. ఉర్దూ 35 ఫి, పా 36 పా 37 హిస్. 38 హి. పే 39 పా 47 ఇ. 48 ఉర్దూ 51 ఇ. ఉర్దూ 55 ఇ. పా. 91 పా, 94 పా. సబ్జ 97 ఇ. ఉ. 12717 ఇ. ఉ. 21 పై. ఉ. 22 పా. పై. 24 పా. పై. 27 హి 36 ఇ. 12898 పా. ఉ. 12904 ఉ. 06 తె. 07 పా. తె. 19 ఉ. అర. 22 పన్. హి. 25 హి. పే. 29 హి. పా. 30 ఇ. 31 ఇ. 32 ఇ. 34 పా. పా. 36 తె. 39 పా. 41 పా. 42 పా. 44 హి. 45 హి. 47 ఇ. 48 ఇ. 50 ఇ. 51 ఉ. 53 హి. ఉ. 54 హి. ఉ. 55 ఉ. 63 పా. 64 పా. 67 అర 68 హి. 73 పా.

మార్కుల పత్రాలు 5 వ తేదీ తరువాత ఆయా కళాశాలల నుంచి పొందవచ్చును.

వరంగల్ ఎన్.జి.ఓ 'హోం'కు శంకుస్థాపన

వరంగల్, ఆగస్టు 1 వరంగల్ లో తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ హోంకు జిల్లా కలక్టర్ శ్రీ ఎం బి, బాలరాజు గత 28 వ తేదీన శంకుస్థాపన చేశారు శంకుస్థాపనోత్సవానికి ముందు ఎన్ జి వో లు పురప్రముఖులు హాజరైనారు శ్రీ బాలరాజు, శ్రీజనార్దన్ రెడ్డి (అడ్వకేట్) జిలా సంఘం అధ్యక్షుడు శ్రీ దిలీప్ సింగ్ ప్రసంగించారు

డా. మాలిక్ రాక

శ్రీనగర్, ఆగస్టు 1: ఇండోనేషియా విదేశాంగమంత్రి డా ఆదం మాలిక్ మూడు రోజులపాటు కాశ్మీర్‌లో పర్యటించి నేటి మధ్యాహ్నం ఢిల్లీ బయలుదేరారు.

మహబూబ్‌నగర్ కళాశాల టీచర్లకు కలెక్టర్ హితవు

మహబూబ్ నగర్, ఆగస్ట్ 1 : స్థానిక జిల్లా హైస్కూల్ కళాశాల అధ్యాపకుల బోధన విషయంలో మరింత శ్రద్ధ వహించి ఎక్కువ మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేటట్లు చూడాలని కలెక్టర్ శ్రీ పాండ్యన్ ఇటీవల కళాశాలను పరిశీలించిన సందర్భంగా అన్నారు. ఈ కళాశాలలో సూటికి యాభయి మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.

కళాశాల అభివృద్ధికోసం ఎక్కువగా నిధులు ప్రోత్సహించే కమిటీ వారి అందచేయగలమని కలెక్టర్ అన్నారు

కమిటీ అధ్యక్షులు (అబ్జుల్‌గని తమ శాయ శక్తులా కళాశాల అభివృద్ధికి పాటుపడుతుమని హామీ యిచ్చారు. (స్వ. వి.)

పూనాలో 127 ఏళ్ల వృద్ధురాలి మృతి

పూనా, ఆగస్టు 1: దొడాబాయ్ శివరాం కంబ్లే అనే 127 ఏళ్ళ వృద్ధురాలు నే డిక్కడ మరణించింది. పూనా కంటోన్మెంట్‌లోని బచూ అడా ప్రాంతానికి చెందిన ఈమె పూనాలో అందరిలోకీ వయోవృద్ధురాలని భావించబడుతోంది.

ఈమెకు 90 ఏళ్ళు పైబడిన ఒక కుమార్తె 60 వ పడిలో వున్న మనుమలు, మనుమరాళ్ళు, మునిమనవలు మునిమనుమరాళ్ళున్నారు.

సాసూన్ జనరల్ ఆసుపత్రి దాదాపు 100 సంవత్సరాల క్రితం నిర్మించ బడింది. ఆ ఆసుపత్రి నిర్మాణంలో వున్నప్పటికే ఈమెకు ముగ్గురు కుమార్తెలు వున్నారట!

శ్రీమతి దొండాబాయ్‌కి ఇంగ్లీషు బాగా వచ్చు. చిన్నప్పుడు ఆమె బ్రిటన్‌లో ఆయాగా పనిచేసింది.

20 వేల వలంటీర్ల దళం ఆవశ్యకత: బారువా సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 1: వచ్చే కిసాన్ ఉత్సవంనాటికి కాంగ్రెస్ సిద్ధాంతాలు, కార్యక్రమానికి అంకితమైన 20 వేలమంది వాలంటీర్లను తయారు చేయవలసిందని యువజన కాంగ్రెస్ ఢిల్లీ విభాగాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవకాంత్ బారువా విన్నవించారు. మొదటిసారిగా ముందుకు వచ్చిన 500 వాలంటీర్ల సుద్దేశించి ప్రసంగిస్తూ, ఇందులో కనీసం సగంమంది బాలికలై ఉండాలని ఆయన సూచించారు.

దేశం రాజధానిలోని పౌరులకు ప్రత్యేక బాధ్యత ఉన్నందున మొదటి ఈ దళం ఇక్కడే నిర్మించడం జరుగుతోందని, ఇక్కడ జరిగే ప్రతి విషయాన్ని దేశంలో అందరూ కనిపెట్టి చూస్తూ ఉంటారని శ్రీ బారువా అన్నారు.

గ్రామాలలోను, ఇతర ప్రాంతాలు ప్రజలు మత తత్వానికి స్వస్తి చెప్పగా, ఢిల్లీలో అది ఇంకా కోటగట్టుకు కూర్చున్నదని, ఈ కోటను పూర్తిగా ధ్వంసంచేసి, ఢిల్లీని దేశభక్తికి పేరుపడ్డదిగా రూపొందించాలని ఆయన అన్నారు,

ఈ వాలంటీరు దళంలోనివారికి గుర్తింపు కార్డులు ఇస్తారు. ఆలాంటి 25 కార్డులను ఆయన పంపిణీచేశారు.

(ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక కార్యక్రమాలను ప్రచారం చేయడం, దుకాణాలలోధరలు, సరుకు నిల్వల పరిశీలన, చీకటి బజారు వ్యాపారం, దొంగ నిల్వలు, కల్తీలాంటి నేరాలను నివారించడం ఈ వాలంటీర్‌దళం విధులుగా ఉంటాయి.

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, ఆగస్టు 1: యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ల ధరలు ఆగస్టు 2 న ఇన్సా పుంటాయి: అమ్మకపు ధర. 10—35. కొనుగోలు 10—05.

కసాపురంలో ఆంజనేయ స్వామికి పళ్లొచ్చాయా?

సంతకల్లు, ఆగస్టు 1: కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి విగ్రహంలో 5 పళ్లు కనిపించాయన్న వార్త సర్వత్రా వ్యాపించి నేడు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎన్. కేశవ ప్రకటించారు.

జూలై 20 వ తేదీన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి రెండు పళ్లు వచ్చాయనే పుకారు వినబడంతో దేవుడంతా ప్రసిద్ధి అయింది. ఈ లోగ్యాన్ని చూడ్డానికి ఇతర రాష్ట్రాలనుంచి కూడా భక్తులు రావడం మొదలుపెట్టారు. గ్రామస్థులు ఈ నిచిత్రం చూడడానికి ఆహ్వానిస్తూ పరాయి వూళ్లలో బంధువులకు కబురు (టెలిగ్రాంలు) పంపారు. భక్తులు తండోప తండాలుగా స్వామిని దర్శించసాగారు.

ఈ దంత రహస్యాన్ని దేవాలయాధికారి ఇలా తెలియజేస్తున్నారు:

శ్రీ ఆంజనేయస్వామి విగ్రహానికి కుంకుమ మొదలైన అర్చనలు చేయడంతో పళ్లు వాటిలోంచి కప్పబడిపోయాయి. జూలై 20 న పూజారులు స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ అభిషేకంవల్ల పైనున్న కుంకుమ వగైరాలు కొట్టుకుపోయి 5 పళ్లు బెల్లంగా బయటపడ్డాయి. విగ్రహం చెక్కినప్పుడే ఆ పళ్లు ఉన్నాయి. క్రొత్తగా బయటపడిన పనే లేదు. ఇది తెలియని భక్తులు ఆంజనేయస్వామికి పళ్లు వచ్చాయి అన్న పదం తిని సృష్టించారు.

ఇక్కడ శ్రీ ఆంజనేయస్వామికి అద్భుతమైన మహత్యం వున్నమాట నిజమే. కాని, పళ్లు రావడం మాత్రం అసత్యం అని అధికారి వెల్లడించారు

నిజామాబాద్, ఆగస్టు 1 బాన్సువాడలో ఒడ్డి కోచింగ్ సెంటర్‌కు క్రీడా ఎంపిక అధ్యక్షుడు శ్రీ జి గంగారాం ప్రారంభోత్సవం జరిపారు.

నగర వార్తలు

తెలుగు టైప్‌రైటింగ్ సంస్థ విద్యార్థులకు వీడ్కోలు

ప్రభుత్వం తెలుగు షార్టు టైపు రైటింగ్ షార్టు హాండ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిని, విద్యార్థులకు ఏర్పాటు చేసిన వార్షికోత్సవానికి అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ముఖ్యఅతిథిగా విచేశారు పరిశ్రమల శాఖ డిప్యూటీ, డైరెక్టరు శ్రీ మొహిన్ నాజ ఖాన్-ర ఆధ్యక్షత వహించారు

నిర్వాహకులు శ్రీ యస్ వెంకట్రావు, శ్రీ అబ్దుల్ రవూఫ్‌ల ముఖ్య అతిథికి అధ్యక్షులకు పూల మాలలు వేశారు

ఇన్‌స్టిట్యూట్ మేనేజర్ శ్రీ యమ్ రాజగోపాల్ ఇన్‌స్టిట్యూట్ స్థాపించిన నాటి నుండి నెటివరకు శిక్షణ పొంది ఉత్తీర్ణులైన విద్యార్థులగురించి తెలిపారు షార్టు హాండ్ ఉపాధ్యాయులు శ్రీ వేలు గోపాల్ నాయుడు వందన సమర్పణతో కార్యక్రమము ముగిసింది

తెలంగాణా క్రయిస్తవ కార్యకర్తల మహాసభ

తెలంగాణా క్రయిస్తవ కార్యకర్తల ప్రథమ మహాసభ 2 సాయంత్రం 5 గంటలకుతార్నాకలోని సెంట్ ఆన్స్ హైస్కూలులో జరుగుతుంది. శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, శ్రీ జె. చొక్కారావు పాల్గొంటారు.

* * *

హైకోర్టు అడ్వకేట్లు అసోషియేషన్ అధ్యర్యాన 2 ఉదయం 10 గంటలకు హైకోర్టులోని అసోషియేషన్ హాలులో న్యాయశాస్త్ర అంశాలపై గోష్ఠి జరుగుతుంది.

* * *

హైదరాబాద్ నగర వాసుల సంక్షేమ సంఘం అధ్యర్యాన 2 సాయంత్రం 5 గంటలకు గాంధి భవనంలోని ప్రకాశం హాలులో మహాసభ జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పాల్గొంటారు.

సైకిల్ రిక్షా లైసెన్సులు

జూన్ 30 నుంచి సెప్టెంబరు 28లోగా పెనాల్టి కట్టకుండా సైకిల్ రిక్షా లైసెన్సులు పునరుద్ధరించుకోవచ్చు. ఆ తరువాత డిశంబరు 27 లోగా పెనాల్టీతో ఆ పని చేయవచ్చునని హైదరాబాదు పోలీసు కమీషనరు తెలియచేస్తున్నారు.

వాణీ జయరామ్ గానసభలో

సినిమానేపథ్యగాయని శ్రీమతి వాణీజయరామ్ రేపు రాగన్ మేరాడేశ్ — క్రింలాండ్. రవీంద్రభారతిలో హిందూస్థానీ గాన కచేరీ చేశారు. సున్నితమైన ఆమె కంఠమాధుర్యంతో శ్రోతలను దాదాపు రెండు గంటల సేపు తన్మయులను గావించి శ్రీ త్యాగరాజ కీర్తనలు, భజనలు, గానాలు ఆధ్యంతం లో ఏర్పరిచిన ఈ కార్యక్రమానికి వసీర్ ఉల్హాన్ టబాలా కంపెనీ మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్ కె ఖన్నా ముఖ్యఅతిథిగా ఎచ్చేశారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

నాకూ స్వతంత్రం వచ్చింది	దీపక్ మీరా, అంజలి
మత్స్యమంగ్లు	సుదర్శన్ 70 ఎం ఎం అలంకార్
చీకటివెలుగులు	వెంకటేశ్, రాజేశ్వర్
ఒలివితం	బసంత్, చిత్రాలి
జీవనజ్యోతి	శాంతి, సెలెక్
బాబు	సాగర్, అప్సర
అన్నదమ్ముల అనుబంధం	సుదర్శన్ 35 ఎం ఎం, రాధిజ
సంసారం	అమర్, రీగల్
హాయిమాతృత్వం	జగత్
క్రీస్తు వేణి	శారద

హిందీ

కామశాస్త్ర	లత, స్కై లైన్, ఆశా, సంగీత్
దోబామాన్	రామకృష్ణ 70 ఎం.ఎం.
మిలి	అల్కా, ప్రశాంత్
ప్యాసిలీ	జమ్మద్, నటరాజ
పాకెట్ మార్	సన్‌రంగ్, సుధా
పక్	కల్పనా శామ్
మజబూత్	జహాన్‌మహాల్, శీష్‌మహాల్
హోరీ మేరా కాన్	రామకృష్ణ 35 ఎం.ఎం.
కేల్ కేల్ మే	అశోక్
జూరీ	దిల్‌షాద్
దీవార్	శోభన
పత్థర్ అవుర్ పాయల్	కమల్
థో ఆంకే బాతాహూ	పాలస్
చుప్కే చుప్కే	రాయల్
ఆప్ మిలోసబసా	మినర్వా
ధర్మాత్మ	విక్రాంతి
పుకార్	అజంతా
సంఘర్ష్	సంగం
జీవన్‌సృత్యు	ప్రభాత్
ఆగర్ లగ్‌జా	బాలాజ
మేరాగన్ మేరాదేశ్ —	క్రింలాండ్.
ఆయా సావన్ జూమ్‌కే	నోబుల్
జైసంతోషిమా —	ప్రకాష్, క్రిష్ణ, మనోహర్

ఇంగ్లీషు

3 రింగ్ సర్కస్ —	లైట్ హౌస్
టూ టైమ్స్ టూ —	టివోలీ
ఆపరేషన్ కాంటర్‌స్పై	లిబర్టీ
వన్‌పేర్	పాజా

ఉదయంసినిమాలు

తెలుగు

శ్రీవెంకటేశ్వర కళ్యాణం	సుదర్శన్ 70 ఎం.ఎం.
జంగారుగాజులు	సుదర్శన్ 35 ఎం.ఎం
దొంగలో దొర	సంగం
రంగులరాట్నం	బాలాజీ
చిరంజీవి	రీగల్
సంపూర్ణ తీర్థయాత్ర —	ప్రభాత్.
టక్కరిదొంగ చక్కనిమక్క —	కమల్.
పగసాధిస్తా —	రాహత్‌మహల్.

హిందీ

ఆవిష్కార్	ఆశోక్
అంకుర్	సన్‌రంగ్, ప్రశాంత్
మేరే హమ్‌దమ్ మేరేదోస్త్	శామ్
జైసంతోషిమా —	దిల్‌షాద్.
ఏక్ చేదారా —	కల్పనా.
హరేరామ హరేకృష్ణ —	జమ్మద్.

ఇంగ్లీషు

ది రివర్ రైడర్స్	బసంత్
ది బ్రెయిన్	విక్రాంతి
టామ్ అండ్ జెర్రీ కార్టూన్స్	శాంతి

తమిళం:

యారుక్కుం వెక్కమిల్లై	నటరాజ
ఎన్‌తంబి —	లిబర్టీ, పరడైజ్.

మలయాళం

నెల్లు	వెంకటేశ, సంగీత్

హర్యానా స్టేట్ లాటరీస్ నోటిఫికేషన్

తేది 30 జూలై 1975

నెం DOL/HR/75/14843 తేది 30—7—75 నాడు రెజిస్ట్రార్ పూలు సెక్టార్—16, చండీగఢ్ నందు హరియానా లక్కీల తమక్షమున హర్యానా స్టేట్ లాటరీస్ 68 వ డ్రా ఫలితములు ఈ క్రింద ప్రకటించ బడినవి

1 వ బహుమతి	(1)	రు 1,00,000	D 158256
2 వ బహుమతి	(1)	అంబాసిడర్ కారు లేక రు. 34,000 నగదు	A 254135
3 వ బహుమతి	(1)	టెలివిజన్ సెట్ లేక లాభముగా రు. 4000	D 184129
4 వ బహుమతి	(5)	ఒక్కొక్కటి రు. 1,000	

A 226646 B 216141 C 145837 D 131140 E 231734

5 వ బహుమతి (3750) రు. 50 ఒక్కొక్కటి (ఏ. బి. సి. డి. ఇ, సీరిస్ అన్నింటిలోనూ యీ క్రింది అంకెలతో అంతమయ్యే అన్ని టిక్కెట్లకు వర్తించును.)

సీరిస్—A	సీరిస్—B	సీరిస్—C	సీరిస్—D	సీరిస్—E
537	451	169	458	370
539	334	465	166	544
398	270	012	199	542

తేదీ 15 & 22 జూలై 1975, మంగళవారంనాడు జరిగిన మినీ డ్రాల ఫలితములు

1 వ బహుమతి (2) రు. 4000 నగదు లేక టెలివిజన్ సెట్ — సి—194327 డి—236270

2 వ బహుమతి (10) రు. 500 ఒకటికి | ఎ—204957 బి—145450 సి—232579 డి—164335 —151439 ఎ—257798 బి—265859 సి—234028 డి—198465 ఇ—166697

3 వ బహుమతి (130) రు. 50 ఒక్కొక్కటి (ఏ, బి, సి, డి, ఇ, సీరిస్ అన్నింటికీ వర్తించును)

133913	139491	139549	142340	147318	149340	151894
155459	155495	156135	163459	179953	181193	183016
191610	197418	199033	210390	224968	240719	246287
249610	252598	253403	253419	254043		

ప్రథమ డ్రాయొక్క మొదటి & రెండవ బహుమతులు పొందిన టిక్కెట్లు గలవారు తమ కమ్మయిలులను స్వయంగా వచ్చి డైరెక్టర్, హరియానా స్టేట్ లాటరీస్, చండీగఢ్ వారికి దాఖలుచేయవలెను. మిగిలిన బహుమతిదారులు తమ గెలుపొందిన టిక్కెట్లు వెనుకభాగమున తమ సంతకముతోనూ పూర్తి చిరునామను వ్రాసి దానితోపాటు సింపుల్ అడ్వాన్సు రసీదు జతపర్చి రిజిస్టరు పోస్టులో పంపవలెను. 30—8—1975 తేదీలోగా అన్ని గెలుపొందినటిక్కెట్లను దాఖలుచేయుటలేదు. అఖిలేగాని మోసముగా అయిన టిక్కెట్లను బహుమతికి అంగీకరింపబడవు.

గమనిక:— డ్రాఫలితములు దినపత్రికయందు ముద్రించేటప్పుడు ఏవైనా పొరబాటు లేక తప్పు వచ్చినప్పుడు డైరెక్టర్ ఆఫ్ హర్యానా స్టేట్ లాటరీస్‌కు ఎంతమాత్రం బాధ్యత లేదు,

హెచ్చు అమ్మకంద్వారా గెలుపొందిన ఏజంట్లు:

1. మెసర్స్ సహాయ్ ఏజన్సీ, హరిమందిర్‌రోడ్, హైదరాబాద్. 3,118.00
2. మెసర్స్ ఎస్. పాల్, 13/1 ఎం. జి. రోడ్డు, కలకత్తా. 2,205.00
3. మెసర్స్ ఎ. కె. దాస్ అండ్ కో 116, మోహన్‌సింగ్ సేన్, కనాట్ ప్లేస్, న్యూఢిల్లీ. 2,060.00
4. మెసర్స్ ఎ. కర్మాకర్, 10, ఆర్మీనియన్ స్ట్రీట్ కలకత్తా—7. 1,460.00
5. శ్రీ ఎస్. ఎస్. సూర్‌వా, 12, మోహన్‌సింగ్ ప్లేస్, కనాట్ ప్లేస్, న్యూఢిల్లీ. 1,030.00
6. శ్రీ జి. పి. ఖురానా, 3, కుర్షీద్ మార్కెట్, పహర్ గంజ్, ఢిల్లీ. 1,020.00
7. మెసర్స్ భారత్ లాటరీ ఎంపోరియం అర్రా. 152.50
8. మెసర్స్ భాటియా లాటరీ స్టాల్ 22, కాలేజ్ గంజ్, అహమ్మదాబాద్ 102.50
9. మెసర్స్ భాటియా లక్కీ (లాటరీ) సెంటర్ ఖర్గారోడ్, నియర్ పంత్ టాకీస్, అహమ్మదాబాద్ 100.00
10. మెసర్స్ టాలాట్ బ్రదర్స్, పీర్ పహర్‌కార్ మార్, ఇండోర్ 100.00
11. మెసర్స్ ఎం. రాయ్, 1/1 ఎ. పి. సి. రోడ్, కలకత్తా 100.00

మరుసటి 69 వ డ్రా యొక్క ఆకర్షణలు: మొదటి బహుమతి — రు. 1,00,000

రెండవ బహుమతి — రు. 10,000 లేక రెఫ్రిజిరేటర్ + టెలివిజన్ సెట్

మరియు వేల సంఖ్యలో యితర బహుమతులు.

డ్రా జరుగు తేదీ: 20-8-75

ఇంతవరకు 3.08 కోట్ల రూపాయలను 1,15,736 మంది బహుమతులు గెలుపొందిరి.

ఈసారి మీరే గెలుపొందవచ్చును.

హెచ్. కే. జోయిస్, డైరెక్టర్ హర్యానా స్టేట్ లాటరీస్, చండీగఢ్.

రాయలసీమ గ్రామీణ విద్యుదీకరణ పథకానికి రు. 5 కోట్లు: శ్రీ నరసప్ప వివరణ

హైదరాబాదు, ఆగస్టు 1 గ్రామీణ విద్యుదీకరణ పథకం క్రింద రాయలసీమ ప్రాంతానికి రు. 5 కోట్లు కేటాయించినట్లు రాయలసీమ ప్రణాళిక అభివృద్ధి మండలి చైర్మన్ శ్రీ కె. బి. నరసప్ప వెల్లడించారు.

గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వెంకటప్పయ్య ఇటీవలఢిల్లీలో కలుసుకుని రాయలసీమ అభివృద్ధి గురించి శ్రీ నరసప్ప చర్చించారు.

ఈ పథకం క్రింద కేటాయించిన రూ5 కోట్లలోను అనంతపురం జిల్లాకురు130.94 లక్షలు, కర్నూలు జిల్లాకు రు.108. 13 లక్షలు, కడపజిల్లాకు రు. 165. 56లక్షలు చిత్తూరు జిల్లాకు రు. 88. 19 లక్షలు మంజూరు చేసినట్లు శ్రీ నరసప్ప తెలియజేశారు.

తాలూకా వారీగా కేటాయింపు యిలా వుంది: అనంతపురం జిల్లా కదిరి తాలూకా రు. 45 లక్షలు తాడిపత్రి రు. 40. 60 లక్షలు, ధర్మవరంతాలూకా, రు. 5. 69 లక్షలు, అనంతపురం తాలూకా రు.8. 48 లక్షలు, సింగనమలకు: రు.31—17 లక్షలు

కర్నూలు జిల్లాలో పత్తికొండ తాలూకాకు రు. 51. 16 లక్షలు, ధోనతాలూకాకు రు. 52. 14 లక్షలు నంద్యాలకు రు. 4. 83 లక్షలు.

కడపలో పులివెందులకు రు. 39. 78 లక్షలు,రాయచోటిరు.125. 78 లక్షలు.

చిత్తూరు జిల్లాలో పుంగనూరు తాలూకాకు. రు. 79. 82 లక్షలు, శ్రీ కాళహస్తి తాలూకాకు రు. 8. 37 లక్షలు.

ఈ మొత్తాలను కృష్ణా పథకం క్రింద ఆరు ప్రాంతాల విద్యుదీకరణకు మంజూరు చేశారు.

న్యూఢిల్లీ విద్యుచ్ఛక్తి కార్పొరేషన్ వద్ద పెండింగులో వున్న రు. 156. 31 లక్షలను వీలయినంత త్వరలో మంజూరు చేయవలసిందిగా శ్రీ నరసప్ప కోరారు. ఈ మొత్తం అనంతపురం, కర్నూలు, కడప, జిల్లాలలో విద్యుదీకరణకు కేటాయించబడింది.

నిర్మల్ సమితి ఖరీఫ్ పథకం

నిర్మల్, ఆగస్టు 1: 1975—76 ఖరీఫ్ పీజన్: నిర్మల్ సమితిలో ఒక సమగ్ర కార్యక్రమం రూపొందించబడింది. అధిక దిగుబడినిచ్చే వరి, జొన్న, మొక్కజొన్న పైరులను మరితం ప్రాంతంలో వేయటానికి యిదివరకే చర్యలు తీసుకోబడ్డాయి.

ఎరువులు, విత్తనాలు మున్నగు వెట్టుబడుల నిమిత్తం సమితిలోని రైతులకు సరియైన రేటిక సరఫరాలపై నిర్వాటువేయబడింది. రు. 1.62 లక్షల స్వల్పకాలిక ఋణాలు, రు. 21.3 లక్షల సహకార పరపతి సంఘ నిమిత్తం నిర్వాటుచేయబడ్డాయి.

అధిక నూటిదిగుబడినిచ్చే రకాలలోకి తీసుకొని రావడానికి సమితి నిష్ణాతులైన కొందరు రైతులు మరుకుగా పని చేస్తున్నారు.

EDUCATIONAL

శాతవాహన కాలేజి, గాంధినగరం, విజయవాడ

ఈ క్రింది కాంబినేషన్లు లభించును. ఇంటర్మీడియేట్: (1) ఇంగ్లీషు (2) తెలుగు/హిందీ / సంస్కృతం (గ్రూపు: ఎం.పి.సి., బై.పి.సి., సి.ఇ.సి, సి.ఇ.జి.

బి.ఏ (ఇంగ్లీషు మీడియం) (గ్రూపు ఎకనమిక్స్ (మెయిన్)— హిస్టరీ, పాలిటిక్స్ (అప్లయిడ్) యూనివర్సిటీ అనుమతితోబిఏ: మాథమాటిక్స్, (మెయిన్) — ఎకనమిక్స్, స్టాటిస్టిక్స్ (అప్లయిడ్), పాలిటిక్స్ (మెయిన్) హిస్టరీ, ఎకనమిక్స్ (అప్లయిడ్)

బి. ఎస్‌సి: (ఇంగ్లీషు మీడియం) మాథమాటిక్స్ (మెయిన్)— ఫిజిక్స్, కెమిస్ట్రీ (అప్లయిడ్) ఫిజిక్స్ (మెయిన్)— మాథమాటిక్స్ కెమిస్ట్రీ (అప్లయిడ్) బాటనీ (మెయిన్) జువాలజీ, కెమిస్ట్రీ (అప్లయిడ్), జువాలజీ(మెయిన్) బాటనీ, కెమిస్ట్రీ (అప్లయిడ్).

హాస్టల్ వసతి లభించును.

తిరుమల తిరుపతి దేవస్థానములు

టెండరు నోటీసు

Roc. No. P2-230/ Press/75

టి. టి. డి. ప్రెస్, తిరుపతికి కాలండర్ ముద్రణ కాగితము సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. దేవస్థానములు, తిరుపతివారి ఆఫీసుకు 18—8—75 సా. 4 గంటలలోగా చేరునట్లు ఈ క్రింది వంతకపుదారులు కోరుతున్నారు.

టెండరు షెడ్యూళ్లు, టెండరు విజ్ఞప్తులను మేనేజర్, టి. టి. డి. ప్రెస్, తిరుపతివారి నుండి తగినంత వ్యవధి లోపల ప్రకటన నెంబరు తేది తెలియజేస్తూ అభ్యర్థనలోబాటు స్వంత చిరునామా వ్రాసి 0.50 పైసల స్టాంపు అంటించిన కవరును పంపి పొందవచ్చును.

(సం.) డి. గోపాలయ్య,
ఎగ్జిక్య

కవితో బొమ్మలయుగంలో-కవితో
కవికించే అందాల అపరంజి బొమ్మ
రసాలుపండిన కొమ్మ రంగులగులాబిదెమ్మ



సాధ్యమైనంత త్వరలో అణుపాటవ పరీక్షల కొనసాగింపు: భారత్ స్పష్టీకరణ

జెనీవా, ఆగస్టు 1: సాధ్యమైనంత త్వరలో అణుశక్తి పాటవ పరీక్షలను కొనసాగించదలచినని భారత్ నిన్న యిక్కడ నిరాయుధీకరణ సమావేశంలో తెలియజేసింది.

భారత్ మొట్టమొదటి అణుపరీక్ష జరిపి యిప్పటికి 14 నెలలు అయింది.

భారత ప్రతినిధి శ్రీ బ్రజేష్ మిశ్రా మాట్లాడుతూ, శాంతియుత ప్రయోజనాల కోసమే తమ దేశం అణుశక్తి పాటవపరీక్షలు జరుపుతుందన్నారు.

అణుశక్తి పాటవ పరీక్షలన్నీ ఒకటేనని కనుక అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందపు క్రిందకు నా[illegible] అణ్వస్త్ర రాజ్యాలు తేవాలని వాదనను శ్రీ బ్రజేష్‌మిశ్రా నిరాకరించారు. దారిద్ర్యం నుండి బయటపడేందుకు సాధ్యమైనప్పుడు ఉపయోగించుకోవలసిందేనని ఆయన అన్నారు.

1974 మే 18న భారత్ తొలి అణు పాటవ పరీక్షను జరిపింది. దాంతో అణ్వస్త్ర సాంకేతిక పరిజ్ఞానము గల ఆరవదేశం అయింది.

విబంధ రాజ్యాల సమన్వయ సంఘం సమావేశం

లిమా, ఆగస్టు 1: విబంధదేశాల విదేశాంగమంత్రుల సమావేశం ఈ నెలలో జరిగే లోపల ఈ దేశాల సమన్వయ సంఘం సమావేశం ఇక్కడ 3 రోజులపాటు జరుగనున్నది. విదేశాంగమంత్రుల సమావేశం ఆగస్టు 25—29 తేదీలలో జరుగుతుంది.

సమన్వయ సంఘం కార్యక్రమాన్ని తయారుచేస్తుంది. ఈ కార్యక్రమంలో విబంధరాజ్యాల కూటమిలో చేరవలసినదిగా కొన్ని రాజ్యాలను విజ్ఞప్తిచేసే అంశం కూడా వుండగలదని తెలుస్తోంది.

సమన్వయ సంఘం సమావేశాలు ఇంతకు ముందు మార్చి 17 నుంచి 19 వరకూ హవానా (క్యూబా) లో జరిగాయి.

డి. ఐ. ఆర్. క్రింద అస్సాం ఆయిల్ కంపెనీ అధికార్ల అరెస్టు

డిబ్రూఘర్, ఆగస్టు 1: డిబ్రూఘర్‌లోని అస్సాం ఆయిల్ కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ ఆర్. రాయ్ చౌధురి, ముగ్గురు సీనియర్ అధికారులను, కంపెనీ మాజీ సీనియర్ క్లర్కును దేశ రక్షణ నిబంధనం క్రింద అరెస్టు చేశారు.

పెట్రోల్ మేనేజరు శ్రీ విశ్వనాథ్ దవరాహి కంపెనీ తాలూకు సీమెంట్‌ను స్వంత పనులకు వాడుకున్నాడట. అందుకుగాను ఆయన్ను అరెస్టు చేశారు. శ్రీ రాయ్ చౌధురి తీసుకున్న సీమెంట్‌ను వెనక్కు యివ్వలేదని ఆయనపై ఆరోపణ. సేల్స్ మార్కెటింగ్ మేనేజరు శ్రీ విశ్వనాథ్ బరూవా సీమెంట్ అక్రమ పంపిణీని అనుమతించినందుకు ఆయన్ను అరెస్టుచేశారు.

కంపెనీ లెక్కలను లోతుగా చూసినందుకు, ఫోర్జరీ నేరానికి సీనియర్ ఇంజనీరు శ్రీ బిమల్ దత్తాను మాజీ సీనియర్ గుమాస్తా శ్రీ జితేంద్రనాథ్ దత్తాను అరెస్టు చేశారు.

వీరందరి బెయిల్ దరఖాస్తులను స్థానిక మేజిస్ట్రేటు త్రోసిపుచ్చారు. అరెస్టు చేయబడిన వారిని జైలులో వుంచాలని ఆయన ఆదేశించారు.

ఎరువుల ఫాక్టరీలలో వాడే షిఫ్ట్ కన్వర్టర్ల ఉత్పత్తి

విశాఖపట్నం, ఆగస్టు 1: ప్రభుత్వ యాజమాన్యంలోని భారత్ హెవీ ప్లేట్ అండ్ వెసల్స్ కంపెనీ, భారత ఎరువుల సంస్థవారి తల్చేర్ ఫాక్టరీ కొరకు దేశంలో మొట్టమొదటిసారిగ షిఫ్ట్ కన్‌వర్టర్‌ను ఉత్పత్తి చేసింది. దీని ఉత్పత్తికి పరిహేను లక్షల రూపాయలు ఖర్చయింది. ఈ పరికరం ఇప్పుడు ప్రత్యేక రైల్లో తల్చేర్ వెళ్తున్నది. ఎరువుల ఫాక్టరీలలో అమ్మోనియా ఉత్పత్తిలో కార్బన్ మోనాక్సైడ్‌ను కార్బన్ డయాక్సైడ్‌గా మార్చడానికి ఈ పరికరం ఉపయోగింపబడుతుంది.

ఈ పరికరం సప్లయ్‌కి 1972 ఆగస్టులో ఆర్డరు ఇవ్వబడింది. దానిని 1974 డిసెంబరులోనే బట్వాడా చేయవలసింది. కాని ముడి వస్తువుల దిగుమతిలో ఆలస్యమైనందువల్ల, విద్యుత్ కొరత, కార్మికుల సమ్మెవల్ల దీనిని ఉత్పత్తి చేయడం ఆలస్యమైంది. అసలు ఈ పరికరాన్ని ఉత్పత్తి చేయడానికి ఏడు మాసాలు పడుబంది.

ప్రస్తుతం తల్చేర్ రామగుండం ఎరువుల ఫాక్టరీలనుండి మూడు షిఫ్ట్ కన్‌వర్టర్లకు, ఎనిమిది శామ్యురేటర్ వాటర్ హీటర్లకు ఆర్డర్లు వచ్చివున్నట్లు భారత్ హెవీ ప్లేట్ అండ్ వెసల్స్ మేనేజింగు డైరెక్టరు లెఫ్టినెంట్ జనరల్ సి. సుందరరావు నిన్న పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. ఈ ఆర్డర్లన్నీ 1976 జూన్ ఆఖరుకు పూర్తి చేయబడతాయి.

ప్రత్యేకంగా రూపొందించబడిన వాగన్ల ద్వారా ఒక్కొక్క కన్‌వర్టర్‌ను రవాణా చేయడానికి లక్ష రూపాయిలు ఖర్చవుతుందని మేనేజింగు డైరక్టరు తెల్పారు.

సింగ్రౌలీ ఎరువుల ఫాక్టరీ ఇటీవల రు.1.67 కోట్ల ఖరీదైన హిట్ ఎక్స్‌ఛేంజర్లు, అమ్మోనియా స్టోరేజి ప్రెజర్ వెసల్స్‌కు ఆర్డర్లు ఇచ్చిందని ఆయన చెప్పారు. 1976 ఆఖరుకు వీటిని బట్వాడా చేయడం జరుగుతుందని, నంగల్ ఎరువుల ఫాక్టరీ కూడా మూడు కోట్ల రూపాయలు విలువచేసే హిట్ ఎక్స్‌ఛేంజర్లు ప్రెజర్ వెసల్స్‌మున్నగు పరికరాలకు ఆర్డర్లు ఇచ్చివున్నదని, వాటిని ఉత్పత్తి చేయడం జరుగుతుందని, 1976 మార్చికల్లా వాటిని బట్వాడా చేస్తామని ఆయన తెల్పారు.

కంపెనీ ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రభుత్వరంగ, ప్రయివేటు రంగ పరిశ్రమలకు సప్లయ్ చేయడానికి ఇరవై ఆక్సిజన్ ప్లాంటులను ఉత్పత్తి చేస్తున్నది.

వివాహము

అధునాతన, సనాతన, నరాంతర, కులాంతర, సరాంతర సాంఘిక, సాంస్కృతిక వివాహములు మన రాష్ట్రంలోగాని, భారతదేశంలోని ఏ యితర రాష్ట్రంలోనైనా కావలసినయువతీ యువకులు, పెళ్ళిన్నవెయ్యాల్సిన పెద్దల మమ్ములను సంప్రదించండి. వివరములకు:
Marriage links, Patamata, Vijayawada-6. Phone: 86-358.

ముఖ్య ప్రకటన

ఆర్. ఎస్. ఎస్. కు రాజీనామా

దేశంలో నిర్మాణ కార్మికుల దుస్థితి, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం చేపట్టిన విధానములగాని కార్యక్రమాలుగాని బారీయజెన్యాయతకు సామాన్యప్రజల జీవనదికసానికోరుదేవకాదని విశ్వసిస్తున్నాను. అందువల్ల రాష్ట్రీయస్వయంసేవక్‌సంఘం ప్రాథమిక సభ్యత్వానికీ, పరకాల ప్రాంత కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నాను

డా॥ సాందరయ్య, ఆర్.ఎం.పి.

తేది 17—7—75. పరకాల.

విజయవాడ—శేష్‌మహల్ (A-C)
పైజాగ్—గీత్ (A-C)
గుంటూరు—విటివ్‌కృష్ణ

ఉపహారం

అన్నికేంద్రాలలో క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తోంది!

3 భయంకర హత్యలలో చిక్కుకొన్న ముగురు కాలేజీ పిల్లల క్రైమ్ & సస్పెన్స్ చిత్రం!

ఖేల్ ఖేల్ మేరా

రిచికపూర్ నీతూసింగ్ రాకేష్‌రోషన్

దర్శకత్వం: రవిటాండన్
సంగీతం: RD.బర్మన్
ఆంధ్ర: పెరైటీపిక్చర్స్
కలర్





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.